




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 343 | కర్నూలు | మంగళవారం జనవరి 13 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







## ప్రాయోజిత పథకాల నిధుల ఖర్చులో నిర్లక్ష్యం

ప్రజల సొమ్ము మురిగిపోతే బాధ్యులెవరని ప్రశ్న

నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని ఆదేశం

అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు




అమరావతి,జనవరి 12(శ్రీచక్ర) : కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై సీఎం చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు , విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలి పోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ÷నాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు.

## అమరావతిని శ్మశానం..ఎడారి అని అన్నారు

అద్భుత రాజధానిగా నిర్మించి చూపుతాం

వృధా జలాలను వాడుకుంటే తప్పేంటి

అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి,జనవరి 12(శ్రీచక్ర) : రాజధాని అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారని.. కానీ ఇదో స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సిఎం చంద్రబాబు చెప్పారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. అధికారులతో సమీక్షలో సిఎం ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ



రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకింతం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ఎ÷-లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

## ట్రంప్, మోదీ మధ్య నిజమైన స్నేహబంధం..

అమెరికా రాయబారి గోర్



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా రాయబారి సెర్జియో గోర్‌కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహబంధం నిజమైనదని అన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమేనని, వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగేందుకే వారు ప్రయత్నిస్తారని వ్యాఖ్యానించారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. భారత్‌కు అమెరికా రాయబారిగా ఆయన సోమవారంనాడు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమకు భారత్ తర్వాతే ఎవరైనా అని చెప్పారు.'ఇండియాతో భాగస్వామ్యం కంటే మాకు ఎవరూ ఎక్కువ కాదు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తాను' అని గోర్ చెప్పారు.

## ఎపిలో పులువురు ఐఎఎస్‌ల బదిలీలు

14మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు




అమరావతి,జనవరి 12(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఐఎఎస్‌లను బదిలీ చేసింది. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను మరింత సమర్ధవంతంగా, సమతుల్యంగా నడిపించేందుకు 14 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి .విజయానంద్ జారీ చేశారు. ఈ మార్పులు జిల్లాస్థాయి పరిపాలనా శాఖల్లో కీలక బాధ్యతలను పునర్విభజన చేసేలా ఉన్నాయి. ఈ బదిలీల్లో పలు ముఖ్యమైన మార్పులు ఉన్నాయి. పౌర సరఫరాల శాఖ డైరెక్టర్‌గా శ్రీవాస్ నుపుర్ అజయ్ కుమార్ నియమితులయ్యారు. గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీ కల్పన కుమారి బదిలీ అయ్యారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా కల్పన కుమారి,విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ కతవాటె మయూర్ అశోక్, గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా కతవాటె మయూర్ అశోక్,తిరుపతి జేసీ, తుడా వైఎస్ ఛైర్మన్‌గా ఆర్.గోవిందరావు, వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్,వైఎస్ఆర్ కడప జాయింట్ కలెక్టర్‌గా నిధి మీనా నియామకం అయ్యారు. ప్రస్తుతం అనంతపురం జేసీగా ఉన్న శివ్ నారాయణ శర్మ బదిలీ అయ్యారు. అనంతపురం జాయింట్ కలెక్టర్‌గా సి.విష్ణు చరణ్ నియామకంజరగింది. ఎపీటీఎస్ ఎండీ మల్లవరపు సూర్యతేజ బదిలీ అయ్యారు. అనకాపల్లి జాయింట్ కలెక్టర్‌గా మల్లవరపు సూర్యతేజ, చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఆదర్శ్ రాజేంద్రన్ నియమితులయ్యారు. వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ ఎస్ఎస్ శోభిక, గిరిజన్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ ఎండీగానియామకం జరిగింది. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గొబ్బిల్ల విద్యాధరి బదిలీ అయివిశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా శివ్ నారాయణ్ శర్మ నియామకం జరిగింది. తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహ బదిలీ అయి, పల్నాడు జిల్లా జేసీగా వి.సంజనా సింహ నియామకం అయ్యారు.

## మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ హఠాన్మరణం

అరసవల్లి, జనవరి 12(శ్రీచక్ర) : శ్రీకాకుళం జిల్లాకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ (78) ఈ సాయంత్రం (సోమవారం) కన్నుమూశారు. అరసవల్లిలోని తన నివాసంలో బాత్‌రూమ్‌లో కాలు జారి పడిపోవడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయన్ని హుటాహుటిన శ్రీకాకుళంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్సపొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు.గుండ కుటుంబం శ్రీకాకుళం రాజకీయాల్లో బలమైన పట్టు కలిగి ఉంది. శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గుండ అప్పల సూర్యనారాయణ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించారు. 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో టీడీపీ తరఫున విజయం సాధించారు. ఎన్టీఆర్ క్యాబినెట్ లో మంత్రిగా పని చేసిన ఆయన.. టీడీపీతో సుదీర్ఘ అనుబంధం కలిగి ఉన్నారు. ఆయన భార్య గుండ లక్ష్మీదేవి 2014లో శ్రీకాకుళం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు.ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదం తర్వాత ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, గాయాల తీవ్రత కారణంగా చికిత్స ఫలించలేదు. మరికాసేపట్లో అరసవల్లిలోని ఆయన నివాసానికి భౌతికకాయాన్ని తరలించనున్నారు.టీడీపీ నాయకత్వం, శ్రీకాకుళం జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు సీనియర్ రాజకీయ నేత మృతికి సంతాపం తెలుపుతున్నారు. గుండ అప్పల సూర్యనారాయణ .. శ్రీకాకుళం ప్రాంత అభివృద్ధికి, బీసీ సమాజ ఉద్ధరణలో కీలక పాత్ర పోషించారు.



## మిగులు జలాలు వాడుకుంటే తెలంగాణకు నష్టం లేదు

ఇరు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు లక్ష్యం

మంత్రి నిమ్మల రామానాయుడు




అమరావతి,జనవరి 12(శ్రీచక్ర) తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో అభివృద్ధి చెందాలన్నది ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం - నల్లమల సాగర్‌కు ఎలాంటి అభ్యంతరాలు చెప్పొద్దని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది కూడా 4,600 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిందని గుర్తు చేశారు. పోలవరం దగ్గర వరదనీరు వాడుకోకుంటే నీళ్లన్నీ సముద్రం పాలవుతాయని అన్నారు. గోదావరిలో పుష్కలంగా నీరుందనే కాళేశ్వరానికి మేం అభ్యంతరం చెప్పలేదు. పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకు కూడా ఉపయోగం ఉంది. ఏపీకి సరిపోగా నీరు మిగిలితే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. అందుకే, పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ నష్టం లేదని చెబుతూనే ఉన్నాం. సముద్రంలో కలిసే 3 వేల టీఎంసీల్లో 200 టీఎంసీలు వాడుకుంటామన్నాం. గత 50 ఏళ్లలో గోదావరి నుంచి 1.53 లక్షల టీఎంసీలు సముద్రంలో కలిశాయని నిమ్మల వెల్లడించారు. పోలవరం ? నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఓ ట్విస్ట్ వచ్చి చేరింది.. సాంకేతిక కారణాల దృష్ట్యా తన పిటిషన్‌ను ఉపసంహరించు కున్నట్టు పేర్కొంది తెలంగాణ ప్రభుత్వం.. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు.. అయితే, పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పై తెలంగాణ అభ్యంతరాలను సుప్రీంకోర్టు డిస్పోజ్ చేయడంపై స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు.. కీలక వ్యాఖ్యలు చేశారు.. వృధాగా సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీల నీటిలో 200 టీఎంసీలు మాత్రమే వాడుకుంటామని స్పష్టంగా చెబుతున్నాం.. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎటువంటి నష్టం లేదని ముందు నుండి మేం చెబుతూనే ఉన్నాం అన్నారు..గత ఐదేళ్లలో గోదావరి వరద నీరు 1,53,000 టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసింది.. ఈ సంవత్సరం 4600 టీఎంసీల నీరు వృధాగా సముద్రంలోకి పోయింది.

## మా ఐదేళ్ల అప్పులు...మీరు 18 నెలల్లో చేశారు

మావి ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు

బాబు చేసినవి రూ.3.02 లక్షల కోట్ల అప్పులు

మాజీమంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబు విమర్శలు

అమరావతి,జనవరి 12 శ్రీచక్ర): వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఐదేళ్లలో చేసిన అప్పులతో పోలిస్తే, కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే దాదాపు అదే స్థాయి అప్పులు చేసిందని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు ఆరోపించారు. జగన్ హయాంలో మొత్తం ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో 18 నెలల్లోనే రూ.3.02 లక్షల కోట్ల అప్పులు చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు అంటే జగన్ హయాంలో చేసిన అప్పుల్లో దాదాపు 90 శాతం అప్పులను కేవలం ఏడాదిన్నరలోనే చేశారని అన్నారు. జగన్ అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని చెప్పిన వారు, చంద్రబాబు అప్పులు చేస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా అంటూ ప్రశ్నించారు. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.69 వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చిందని, 90 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించగలిగామని అంబటి గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చినా, కూటమి ప్రభుత్వ హయాంలోనే దాదాపు రూ.20 వేల కోట్ల విద్యుత్ భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. అలాగే ఎన్నికల హామీలను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో విమర్శించారు. ఇక, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు 'టైగర్ ఆఫ్ మార్షల్' అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన అంబట ి, ఆయనకు అనేక సామర్థ్యాలు, కళలు ఉన్నాయని ప్రశంసించారు. అయితే పవన్‌ను అడ్డం పెట్టుకుని టీడీపీ నేతలు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. జనసేన నేతల నెత్తిన ఎక్కి టీడీపీ నేతలు ఆడుకుంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బెంగుళూరులో ఉంటూ వైఎస్ జగన్.. కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలపై స్పందించిన అంబటి, జగన్‌కు ఇక్కడే శాశ్వత నివాసం ఉ ందని తెలిపారు.

# సంపాదకీయం

## అందరి చూపు మోడీ వైపు...

ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డ చందంగా మారింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిస్థితి.. రష్యా?ఉక్రెయిన్ యుద్ధం ముగించడానికి ఇప్పుడు భారత్‌పై బాంబు పేల్చాలని నిర్ణయించాడు. రష్యాను ఒప్పించడమో.. ఢీకొనడం సాధ్యం కాక.. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్న భారత్‌పై భారీగా టారిఫ్ విధించేందుకు పావులు కదుపుతున్నారు. రష్యాపై ఒత్తిడి పెంచేందుకు ద్వైపాక్షిక ఆంక్షల చట్టానికి అంగీకారం తెలిపారు. సెనేటర్ గ్రాహం ఎక్స్‌లో పోస్ట్ పెట్టి ట్రంప్‌తో చర్చలు జరిపినట్లు వెల్లడించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారాన్ని యుఎస్ పొందుతుంది. వచ్చే వారంలో ఓటింగ్ జరగనుంది. పుతిన్ యుద్ధానికి పరోక్షంగా నిధులు అందించడానికి భారత్, చైనా కారణమని ట్రంప్ ఆరోపణ. చైనా ప్రపంచంలోని అతిపెద్ద రష్యన్ చమురు కొనుగోలుదారు, భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ ఆంక్షలు రక్తపాతానికి మద్దతును కట్టడి చేస్తాయని గ్రాహం వాదన. గతేడాది భారత దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించినట్లే ఇప్పుడు మరింత గట్టిగా ఉంటుంది. భారత్?అమెరికా మధ్య వాణిజ్య ఒప్పంద చర్చలు కొనసాగుతున్నాయి. ఈ బిల్లు ఆంక్షలు ఈ సంభాషణలను ప్రభావితం చేస్తాయి. భారత్ ఆర్థిక వ్యవస్థకు చమురు ధరల పెరుగుదల భారాన్ని మోపవచ్చు. పుతిన్ శాంతి మాటలు చెబుతూనే యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని గ్రాహం విమర్శించారు. ఈ ఆంక్షలు మాస్కో ఆదాయాలను తగ్గించి ఉక్రెయిన్‌కు మద్దతును బలోపేతం చేస్తాయి. బ్రెజిల్ వంటి ఇతర దేశాలు కూడా ఈ జాబితాలో చేరతాయి. ఈ చర్య భారత్‌కు రష్యన్ చమురు ఆధారాన్ని ప్రశ్నిస్తుంది. ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడం, యుఎస్‌తో దౌత్య చర్చలు జరపడం అవసరం. ట్రంప్ విధానం ఉక్రెయిన్ యుద్ధాన్ని త్వరగా ముగించే అవకాశాన్ని కల్పిస్తుంది. కానీ ఆర్థిక సవాళ్లను తెచ్చిపెడుతుంది. ట్రంప్ పాలిటిక్స్‌లో కొత్త మలుపు ఇది. వెనుజువెలాలోకి అమెరికా సైనికులను పంపించి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను కిడ్నాప్ చేశారు. ఈ క్రమంలో ఆ దేశంలోని చైనా, రష్యా డిఫెన్స్ సిస్టం విఫలమయ్యాయి. దీంతో అమెరికా ఆపరేషన్ విజయవంతమైంది. దీంతో ట్రంప్‌కు అహంకారం తలకెక్కింది. దీంతో క్యూబా, ఇరాన్, కొలంబియా, మెక్సికోతోపాటు భారత్‌ను టార్గెట్ చేశారు. వెనెజువెలాలో మదురో దంపతులను లక్ష్యంగా చేసుకుని యుఎస్ విజయవంతమైంది. రష్యా ఎస్?300, చైనా రాడార్లు అమెరికా చొరబాటును పసిగట్టలేకపోయాయి. దీంతో యుఎస్ ఆయుధాల ఆధిపత్యాన్ని నిరూపించింది. ఈ సంఘటన ఆయిల్ వనరులపై యుఎస్ ఆకాంక్షలను స్పష్టం చేస్తోంది. వెనుజువెలాలోని 303 బిలియన్ బ్యారెళ్ల క్రూడ్ ఆయిల్‌ను తరలించుకుపోవడానికి యుఎస్ కంపెనీలను ట్రంప్ ప్రోత్సహిస్తున్నారు. వెనుజువెలాలో విజయం తర్వాత ట్రంప్ ఇప్పుడు మరో ఐదు దేశాలపై ఫోకస్ పెట్టాడు. వెనెజువెలాపై ఆధారపడి ఉన్న క్యూబాను త్వరగా కూల్చివేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయిల్ సరఫరాలు ఆగిపోతే ఇది సులభమవుతుందని వ్యూహం. అందుకే క్యూబాను ఫస్ట్ టార్గెట్ చేశారు. క్యూబాకు చెందిన మచాడో కూడా అమెరికాకు మద్దతు ఇస్తున్నారు. ఇరాన్‌పై మునుపటి దాడుల్లోనూ రష్యన్ టెక్నాలజీ విఫలమైంది. కొలంబియా అధ్యక్షుడు పెట్రోతో మాటల యుద్ధం ఉధృతమైంది. ఈ దేశాల్లో పాలన మార్పులు లక్ష్యంగా యుఎస్ ఒత్తిడి పెరుగుతోంది. కానీ పెట్రో బలంగా నిలబడ్డారు. ట్రంప్‌కు సవాల్ చేస్తున్నారు. అయితే కొలంబియా మెక్సికో పక్కనే ఉంది. అందుకే దానిని కూడా ఆక్రమించి చూస్తున్నారు. అమెరికా కోర్టుల ప్రకారం ఇవి తప్పు చేస్తున్నాయి కాబట్టి అక్కడి ప్రభుత్వాలను కూలుస్తామని ట్రంప్ అంటున్నారు. అక్రమ వలసలు, మాదకాలు కారణంగా మెక్సికోను లక్ష్యంగా చేసుకుని యుఎస్ సైనిక చర్యలు ఆలోచిస్తోంది. సరిహద్దు భద్రతకు ఇది ముఖ్యమని ట్రంప్ వాదన. నాటో సభ్య దేశమైన డెన్మార్క్ భూభాగం గ్రీన్‌లాండ్‌ను యుఎస్ కోరుతోంది. భద్రతా కారణాలతో ఈ డిమాండ్ ప్రపంచవ్యాప్త చర్చనీయాంశం. ఇది యుఎస్ ప్రభావాన్ని ఈ ప్రాంతంలో విస్తరించే అవకాశాన్ని కల్పిస్తుంది. ట్రంప్?మోదీ మధ్య వ్యాఖ్యలు ఉధృతమవుతున్నాయి. రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు, టారిఫ్‌లు, మొక్కజొన్న వ్యాపారం విషయాల్లో యుఎస్ ఒత్తిడి పెరిగింది. షెల్ ఆయిల్ కొనుగోళ్లకు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటోంది. భారత్ మౌనంగా ఉండి స్వంత ఆస్థాను కాపాడుకుంటోంది. యుఎస్ ఆయుధాలు అమ్మకాలకు ఈ సంఘటనలు ప్రచారం చేస్తున్నాయి. మన దేశం మీద అమెరికా ఇప్పటికే 50% టారిఫ్ విధిస్తోంది. అప్పట్లో అమెరికా తీసుకున్న నిర్ణయం వల్ల భారత్ కుప్పకూలుతుందని అందరూ అనుకున్నారు. వారు అనుకున్నట్టుగానే స్టాక్ మార్కెట్ కుప్పకూలిపోయింది. సంపద మొత్తం ఆవిరి అయిపోయింది. ఆ తర్వాత నెమ్మదిగా పరిస్థితి మారిపోయింది. అప్పటి మాదిరిగా కాకపోయినప్పటికీ, అమెరికాకు భారత్ నుంచి ఎగుమతులు వెళ్తూనే ఉన్నాయి. వాస్తవానికి ఈ సుంకాల వల్ల అమెరికాలో ఉన్న కస్టమర్ల మీదనే భారం ఎక్కువగా పడుతుంది. ట్రంప్ వల్ల అమెరికాలో ఆ వస్తువులను కొనేవారికి ఆర్థికంగా భారం పెరిగింది. ఈ ఎఫెక్ట్ ఇండియన్ కాస్తలో కాస్త క్షీణిస్తాయి. అయితే అమెరికా మార్కెట్లో భారతదేశం నుంచి వచ్చే వస్తువుల ధర పెరుగుతుంది. అలాంటప్పుడు ఇబ్బంది ఉండదు. అలాంటప్పుడు ట్రంప్ వెయ్యి శాతం సుంకాలు విధించినప్పటికీ పెద్దగా ఇబ్బంది ఉండదు. కాకపోతే అమెరికాకు భారత్ నుంచి ఎగుమతి వస్తువుల పరిమాణం తగ్గుతుంది.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి.





కర్నూలు లీగల్, జనవరి 12 ( శ్రీ చక్ర): యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో డ్రగ్స్ రహిత భారతదేశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన యువతకు కలిగే ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, సామాజిక దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది గీతామాధురి నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్. 1933, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100ల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో పుల్లయ్య కాలేజీ విద్యార్థులు, ప్యారా లీగల్ వాలంటీర్స్, ప్యానెల్ లాయర్స్ పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి యువసేన ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు









డోన్, జనవరి 12 (శ్రీచక్ర): సంక్రాంతి పండుగ" సందర్భంగా సోమవారం ధర్మవరం సుబ్బారెడ్డి గారి యువసేన ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు డోన్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి కార్యాలయం నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలు మన్నె మల్లీశ్వరమ్మ, చాటకొండ సునిత, మన్నె భారతి, తనుజా, శాలిని ప్రకాష్ , మన్నె సాత్వీక ,మన్నె కావ్య హాజరయ్యారు. ముగ్గుల పోటిలో గెలుపొందిన వారు మొదటి బహుమతి:ఫ్రీడ్జ్, రమణమ్మ(సీసంగుంతల, డోన్),× రెండవ బహుమతి: వాషింగ్ మిషన్, చితినివతీ:పి.రామేశ్వరమ్మ (బేతంచేర్ల) మూడవ బహుమతి: టి.వి, చితినివతీ: అర్చన(కొత్తపేట, డోన్) నాలుగవ బహుమతి:మిక్సర్ గ్రైండర్, చితినివతీ: పావని (గోసానిపల్లె) ఐదవ బహుమతి:గ్యాస్ స్టవ్, చితినివతీ: 1. కవిత(ప్యాపిలి), విజయ లలితా (టి.ఆర్.నగర్ ,డోన్) ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చాటకొండ శ్రీనివాసులు, అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి,తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నె భరత్ కుమార్ రెడ్డి, కిరణ్,హనుమంత రెడ్డి, చనుగొండ్ల కాశీ విశ్వనాథ్ మరియు ధర్మవరం సుబ్బారెడ్డి యువసేన పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి ఒక వరం:టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం , జనవరి 12,(శ్రీచక్ర) : ప్రతి నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలాంటిదని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని తెదేపా కార్యాలయంలో 9 వ విడత కింద నియోజకవర్గంలోని 81 మంది రూ. 43,96,022 మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి , టీడీపీ యువనేత ఎన్. రాకేశ్ రెడ్డి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలో ఇప్పటి వరకు 250 మంది లబ్ధిదారులకు రూ. 1,59,44,626 ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం , మాధవరం రెడ్డి సోదరులు మీకు అండగా ఉంటామని. మీ సమస్యలను పరిష్కరించేందుకు నేను ఎల్లప్పుడూ మీ వెంటనే ఉంటాను అని ప్రజలకు భరోసా ఇచ్చారు. కొంతమంది కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ నిధులు విడుదల చేయడం లేదని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని , ప్రజలు అలాంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దన్నారు. కోసిగి మండలానికి చెందిన38 మంది లబ్ధిదారులకు రూ. 12,31,536, కౌతాళం మండలానికి చెందిన24 మంది లబ్ధిదారులకు రూ. 17,39,008, మంత్రాలయం మండలానికి చెందిన10 మంది లబ్ధిదారులకు రూ. 9,05,452పెద్దకడబూర్ మండలానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు రూ. 5,14,626 సీఎం సహాయ నిధి చెక్కులు అందిచడం జరిగిందన్నారు. మంత్రాలయం టీడీపీ మండలాధ్యక్షులు ఎస్ఎం గోపాల్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ , సతీష్ నాయుడు, మూత్తురెడ్డి,రామిరెడ్డి,అడివప్ప గౌడ్, , బసలదొడ్డి ఈరణ్ణ, మల్లికార్జున, సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు,బోయ మారెప్ప,అయ్యన్న, నర్సారెడ్డి, రాజానందు,హరివిలి వీరేష్, గిరి,ముకన్న,నాగిరెడ్డి, డిసి తిమ్మప్ప , మంగళి మల్లికార్జున , నాలుగు మండల టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరటికోళ్ళతో స్వయం ఉపాధి మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ

### మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కూటమి ప్రభుత్వం కృషి



కోట : జనవరి 12 (శ్రీ చక్ర):కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద వెలుగు కార్యాలయం ఏపీఎం అనీలా ఆధ్వర్యంలో పొదుపు సంఘాలకు సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం మండల పరిధిలోని అన్నీ పంచాయతీలకు 100 యూనిట్ల పెరటి కోళ్లను పొదుపు మహిళలకు పంపిణీ చేశారు.ఒక యూనిట్ కు 8 పెట్టలు,3 పుంజులు అందజేశారు.అదేవిధంగా రైతులకు 20 పొదుపు సంఘాలకు గాను 20 పవర్ స్ప్రేయర్ లను రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా సభ్యులకు అందజేశారు. సాధారణంగా ఒక స్ప్రేయర్ 11,500 రూపాయలు ఉండగా ప్రస్తుతం రైతులకు పొదుపు సంఘం ద్వారా 9,000 రూపాయలకు మంజూరు చేస్తున్నామని అధికారులు తెలియజేశారు.అనంతరం స్థానిక స్థానిక తహసీల్దార్ కటారి.జయ జయ రావు,ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్,తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్. జలీల్ అహ్మద్ లు మాట్లాడుతూపెరటి కోళ్ల పంపిణీ వలన ఎన్నో లాభాలు 365 రోజులు గుడ్లు పెడతాయి అలాగే మంచి పౌష్టికాహారం ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోట మండల చైర్మన్ ప్రమీల,కోట మండలం ఎంపీపీ సౌజన్య రెడ్డి,కోట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు,ెల రఘురామ్,పల్లెమల్లు.వెంకటకృ ష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి సిద్దపరెడ్డి పోలమ్మ, ఎంపీటీసీలు షేక్ షంషుద్దీన్,దారా. సురేష్,రఘుబాబు,అక్బర్ బాషా, కర్లపూడి కోటి,కోట మండల తహసీల్దార్ కే.జయ జయ రావు,ఎంపీడీవో దిలీప్ కుమార్ నాయక్,ఏపీఎం అనీలా,వెలుగు సీసీలు ప్రసాద్,భాస్కర్,శంకరయ్య, అలివేలమ్మ,వెలుగు సిబ్బంది హిమబిందు పొదుపు సంఘాలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో ఆధ్యాత్మిక విలువలు, సేవాభావం ఎంతో ముఖ్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి






డోన్, జనవరి 12 (శ్రీచక్ర): డోన్ పట్టణం గుత్తి రోడ్ సమీపం లోని త్రివర్ణ కాలనీలో ఉన్న హోసన్నా మందిరంలో నిర్వహించిన వార్షికోత్సవ కృతజ్ఞత సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక విలువలు, సేవాభావం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇటువంటి సభలు ప్రజల్లో ఐక్యతను, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అలాగే ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, సద్భావనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రజలు పరస్పరం ప్రేమాభిమానాలతో మెలగాలని, సేవా భావంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను గుర్తించి, సమాజ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే డోన్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలసంక్షేమమేతన ప్రథమ లక్ష్యమని, ప్రతి వర్గానికి న్యాయం చేకూరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అక్షరాస్యత శాతాన్ని పెంచాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు , జనవరి 12 (శ్రీచక్ర): జిల్లాలో అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అక్షరాస్యత శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉన్న నిరక్షరాస్యులు 1,61,914 మందిని అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా డిఆర్ డి ఏ, డ్వామా, మెప్మా ద్వారా విద్యా వాలంటీర్లను ఏర్పాటుచేసి,వారికి చదువు నేర్పించేలాతగినచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మార్చి 29 వ తేదీన నిర్వహించనున్న పరీక్షకు వారిని హాజరు పరిచి, వారందరూ ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 16101 ప్రదేశాల్లో శిక్షణ తరగతులు జరుగుతు న్నాయని, ఆ ప్రదేశాల్లో తగిన సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ, సమగ్ర శిక్ష ఏపీసీ కలెక్టర్ ఆదేశించారు. ఉత్తీర్ణత పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం.చేయబడుతుందని వారికి.తెలియచేసి ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి , డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ చంద్రశేఖర్ రెడ్డి , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , డ్వామా పీడీ వెంకట రమణయ్య , మెప్మా పీడీ శ్రీనివాసులు , డీఈవో సుధాకర్ , సిపిఓ భారతి , డివిజనల్ పంచాయతీ అధికారి తిమ్మక్క పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉద్యోగుల క్రీడా పోటీలు

కోట : జనవరి 12 (శ్రీ చక్ర): కోట మండలంలోని విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చెందోడు సబ్ దివిజినల్ కార్యాలయం విద్యుత్ శాఖ ఏ డి ఈ చెన్నయ్య ఆధ్వర్యంలో కోట ఏ పి ఎస్ డబ్ల్యూ ఆర్ గురుకుల పాఠశాల గ్రౌండ్ లో క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటిల్లో కోట,చెందోడు,వాకాడు, చిట్టమూరు మండలాల పరిధిలో ఉండే విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొని క్రికెట్ పోటీలు నిర్వహించగా చెందోడు సబ్ స్టేషన్ సెక్షన్ ఉద్యోగులు విజేతలు గా నిలిచారు. దీనితో తోటి విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది విజేతలుకు అభినందనలు తెలిపారు. ఈ పోటిల్లో ఏ డి ఈ చెన్నయ్య,ఏ ఈ లు శశికళ, నారాయణ రెడ్డి,విజయ,తదితర లైన్ మెన్ శేషు కుమార్,తదితర విద్యుత్ ఉద్యోగస్తులు ఉన్నారు.



# ఎమ్మిగనూరును జిల్లాగా ఏర్పాటు చేయాలని కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన,

**ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమన్నీ ఉధృతం చేస్తామని పలు విద్యార్థి సంఘాల నాయకులు,యువజన, ప్రజాసంఘాలు, జేఏసీ నాయకులు డిమాండ్**



ఎమ్మిగనూరు,జనవరి, 12( శ్రీ చక్ర):-ఎమ్మిగనూరును జిల్లాగా ప్రకటించాలని పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఐదు నియోజకవర్గాలను అభివృద్ధి పతంలో నడిపిస్తూ ఆదోని ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ఎమ్మిగనూరు ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని సాధన కమిటీ జేఏసీ నాయకులు రాజేష్, రంగయ్య, చిన్ని ప్రసాద్, చార్లెస్, కృపాకర్ రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. అనంతరం కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్ష ను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎమ్మిగనూరు ప్రాంతం శాంతికి నిలయంగా అన్నారు.వేల ఎకరాలు ప్రభుత్వ భూములు కలిగిన ఉన్న ప్రాంతం నిరతరం త్రాగునీరు కలిగిన ప్రాంతం ప్రక్కనే తుంగభద్ర నది తీరం కలిగిన ప్రాంతం అన్ని మతాలకు ,కులాలకు అన్నదమ్ములుగా ఆత్మీయత కలిగిన ప్రాంతమే మన ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రాంతం అన్నారు. ఎమ్మిగనూరు నియోజ కవర్గాన్ని ఆనుకొని ఉన్న మంత్రాలయం,పత్తికొండ, ఆదోని,కోడుమూరు వంటి నియోజకవర్గాలు అనుకోని మధ్యలో ఉన్న ప్రాంతం ఎమ్మిగనూరు ఈ నియోజకవర్గాల్లో ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు సైతం నిత్యం వలసలకు బాంబే, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై,గుంటూరు వంటి దూర ప్రాంతాలకు జోరుగా వలసలు వెళ్తున్నారని అన్నారు. అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉన్న ఎమ్మిగనూరును జిల్లా చేయడం ద్వారా ఇక్కడే అందరికీ ఉపాధి దొరుకుతుం దని అదేవిధంగా వలసలను కూడా నివారించవచ్చని, అందుకు భిన్నంగా ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి అనువైన వేల ఎకరాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. వేల ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ అదేవిధంగా ఈ ప్రాంతంలో జాతీయ,రాష్ట్ర విద్యాలయాలు, విద్యా కేంద్రాలు అన్నీ ఉన్నాయి కాబట్టి ఇప్పటికీ ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా మారడం జరిగిందని తెలిపారు.ఈ ప్రాంతంలో అనేక మంది చేనేత వృత్తిని నమ్ముకొని చేనేతలు బతుకు జీవనం కొనసాగిస్తున్నారని కానీ వారికి ఉపాధి లేక వారు నేత నేసిన వస్త్రాలకు స్పందన తగ్గిపోవడంతో ఎక్కడో ఉన్న గద్వాల,సిరిసిల్ల వంటి పట్టు వస్త్రాలకు భారీ డిమాండ్ సంపాదించుకున్నారని తెలిపారు.ఎమ్మిగనూరును జిల్లా చేయడం ద్వారా ఇదే చేనేతలు వేసిన పట్టు వస్త్రాలకు మార్కెట్లో బ్రాండ్ తో పాటు భారీగా డిమాండ్ పెరిగి దేశ,విదేశాలకు చేనేతల పట్టు వస్త్ర వ్యాపార రంగానికి ఊతమిస్తుందని, అదేవిధంగా మార్కెట్లో భారీగా ఆధారణ కూడా లభిస్తుందని ఇక్కడ ఉన్న చేనేత కార్మికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు త్రాగునీరు పుష్కలంగా దొరుకుతాయని తెలిపారు.జిల్లా చేయడం ద్వారా ఇక్కడ ప్రాంత రైతాంగానికి ఖీఆా కుడి కాలువ ద్వారా వ్యవసాయ రంగానికి సాగు నీరు కూడా పుష్కలంగా అందుతున్నాయన్నారు.ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే పక్కనే ఉన్నా మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దేవస్థానం ఉండడంతో దేశ,విదేశాల నుండి అనేక మంది భక్తులు వస్తూ పోతూ ఉంటారని అన్నారు. భక్తులకు కూడా అన్ని రకాలుగా ఒక నగరంగా ఏర్పాటు చేసినట్లు అవుతుందని తెలిపారు.ఎమ్మిగనూరును జిల్లా కేంద్రం చేయడం ద్వారా ఆదోనిని పారిశ్రామికంగా జంటా నగరలుగా ఏర్పడి పూర్తిగా అభివృద్ధి చెందుతాయి అన్నారు.అలాగే వెనుకబడిన ఆలూరులో వేదవతి ప్రాజెక్ట్ నిర్మించి రైతులకు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. పత్తికొండలో కూడా రాష్ట్ర స్థాయిలో వాణిజ్య వ్యాపార రంగానికి ఊతమిచ్చే విధంగా మరింతగా అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటే మరింతగా ఈ ఐదు నియోజకవర్గలు మరింతగా అభివృద్ధి చెందుతాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్షను పరిగణలోకి తీసుకొని ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంతో పాటు ప్రక్కనే ఉన్న ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాలను మరింతగా అభివృద్ధి చేయాలని, లేని యెడల ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బతుకమ్మ, గోవిందమ్మ,రాము,నాని,నాగేష్, అశ్విరదం, ప్రసన్న,తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో టాయిలెట్ రూమ్ పనులు పరిశీలన



కోట : జనవరి 12 (శ్రీ చక్ర):కోట మండలంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ప్రజల సౌకర్యార్థం కోసం టాయిలెట్ రూమ్స్ పనులను సోమవారం స్థానిక తహసీల్దార్ కటారి.జయ జయ రావు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని రెవిన్యూ కార్యాలయంలో ప్రజలు యొక్క పనులు అవసర నిమిత్తం కొరకు వస్తూ పోతుంటారు.వారి సౌకర్యార్థం కోసం ప్రత్యేకంగా టాయిలెట్ రూమ్స్ ను నిర్మించడం జరిగిందని కోట తాహాసిల్దార్ కటారి.జయ జయ రావు అన్నారు. ఈ నేపథ్యంలో ఆయా పనులను తహసిల్దార్ కే.జె జె రావు తో పాటు అర్డబ్యూఎస్ ఏ అరవింద్, ఎంపీటీసీ షంషుద్దిన్ లు క్షుణ్ణంగా పరిశీలించారు.త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు టాయిలెట్స్ రూములు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు.

## చెందోడులో మెగా కంటి వైద్య శిబిరం



కోట జనవరి12 (శ్రీ చక్ర):కోట :ఎం విరావు ఫౌండేషన్ 18వ వార్షికోత్సవ సందర్భంగా గత పది రోజులుగా వరుసగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం కోట మండలం చెందోడు గ్రామంలో కోట రమేష్ ఐ కేర్ డాక్టర్ వాంజివాక.రమేష్ వారి సిబ్బందితో కోట మండలం చెందోడు గ్రామంలోని ఎం వి రావు ఫౌండేషన్ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు చెందోడు గ్రామ ప్రజలుపాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులు,అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ,కార్యదర్శి ఎమ్,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చెందోడులో పెరటి కోళ్లు పంపిణీ



కోట జనవరి 12 (శ్రీ చక్ర): కోట మండలంలోని చెందోడు పంచాయతీలో పొదుపు సంఘాలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పెరటికోళ్లను పొదుపు సంఘాల మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం టిడిపి నాయకులు బందల రఘురాం మాట్లాడుతూ పొదుపు మహిళలు పెరటి కోళ్ళు పెంపకంతో ఆర్థిక అభివృద్ధి పెంపొందించుకోవాలని తెలిపారు.పం చాయతీలో ఎవరికైనా పెరటి కోళ్ళ అవసరమైనచో సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు.అదేవిధంగా పొదుపు మహిళల కోసం పెరటి కోళ్ళ పెంపక విధానాన్ని ఏర్పాటు చేయడం సంతోషదాయకంగా ఉందన్నారు.ఈ సందర్భంగా సోమవారం చెందోడు పంచాయతీ కార్యాలయం వద్ద టీడీపీ నాయకులు బందెల రఘురామ్,మాజీ ఎంపిటిసి బాధనం బాల సుబ్రహ్మణ్యం, పల్లెముల్లు.వెంకటకృష్ణ రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ ఎస్.కిరణ్ కుమార్,పశు వైద్యాధికారి సిరాజ్ ఖాన్,వెలుగు సీసీ అలివేలమ్మ,వి ఏ ఓ రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ విజేత లకు బహుమతులు పంపిణీ..

జీలుగుమిల్లి జనవరి 12 (శ్రీ చక్ర)జీలుగుమిల్లి మండలం లోని గంగన్న గూడెం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గంగన్నగూడెం, దిబ్బగూడెం,పాములవారిగూడెం మూడు గ్రామాల గ్రామస్తుల భాగస్వామ్యంతో ఐక్యతతో నేటి యువతకు స్ఫూర్తిని కలిగించాలనే ఉద్దేశంతో వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహించారు.ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం లో ఎస్ ఐ క్రాంతి కుమార్ పాల్గొని విజేత లకు బహుమతులు అందించారు.మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించిన ములగలంపల్లి కి 15,116/-రెండో బహుమతి దాట్లవారిగూడెం 10,116/- మూడవ బహుమతి మడకంవారిగూడెం 7116/- నాల్గవ బహుమతి టి. గంగన్న గూడెం 5116/- రూపాయలను సర్పంచ్ కోర్స.వెంకటలక్ష్మి, ఎంపిటిసి ఎం.వెంకటలక్ష్మి లతో కలిసి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోర్స వెంకటలక్ష్మి, ఎంపిటిసి మొడియం వెంకటలక్ష్మి సీనియర్ ఉద్యోగస్తులు బాలకృష్ణ (రైల్వే డిపార్ట్మెంట్) పందు నాగేశ్వరరావు (హెచ్ఎం) కొమరం సత్యనారాయణ (టీచర్) తాటి వెంకటేశ్వరరావు కోర్స నాగేశ్వరావు ధారబోయిన దుర్గారావు, మొడియం వెంకటేశ్వరరావు (హెచ్ఎం) మొడియం ఆనందరావు టీచర్, కుంజ సుబ్బారావు టీచర్ కోర్స రాజు టీచర్ కుమ్మరి ఏసు టీచర్ కుంజ రాంబాబు మరియు అధిక సంఖ్యలో మండలంలో ఉన్న గ్రామస్తులు ఉద్యోగస్తులు మహిళలు గ్రామ కమిటీ యూత్ పాల్గొన్నారు



# సంక్రాంతి సంబరాలతో రామచంద్రపురాని నూతన శోభ!

**కోనసీమ సంక్రాంతి ఉత్సవ్ సంబరాలకు సర్వం సిద్ధం**









రామచంద్రపురం , జనవరి 12( శ్రీచక్ర)డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలో వి ఎస్ ఎమ్ కళాశాల వేదికగా సత్యం వాసంశెట్టి పౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15 వ తేదీ వరకు నిర్వహించనున్న కోనసీమ సంక్రాంతి ఉత్సవ్-2026 మహోత్సవాల ఏర్పాట్లు పూర్తయ్యాయి.మూడు రోజులపాటు నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు భారీ స్థాయిలో అత్యంత వైభవంగా జరగనున్నాయి. వి ఎస్ఎమ్ కళాశాల ప్రాంగణాన్ని మన సుభాష్-మన రామచంద్రపురం గా ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామీణ వాతావరణం ప్రతిబింబించేలా చేసిన ఏర్పాట్లు ప్రత్యేకంగా వీనుల విందు చేయనున్నాయి. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా అక్కడ నిర్మించిన తాత్కాలిక కట్టడాలు రామచంద్రపురం రాజు గారి కోట, వెంకటేశ్వర స్వామి ఆలయం, శివాలయం, పూరేగుడిసెలు, మండువా లోగిలి, వరిచేలు, కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ నమూనా, కోటిపల్లి ముక్తేశ్వరం రోడ్డు బ్రిడ్జి నమూనా తదితర సెట్టింగ్లు సూపర్ లు నాకట్టుకునేలా నిర్మించారు. నేటి తరానికి మన సంప్రదాయాలు కళ్లకు కట్టేలా ప్రతిబింబిస్తున్నాయి. మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు చూపరులను అలరించనున్నాయి ఇవే సాంస్కృతిక కార్యక్రమాలు . మూడు రోజుల కోనసీమ సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు జనవరి 13న సంక్రాంతి పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, జానపద గీతాలాపనలు, నృత్యాలు, తప్పెట గుళ్లు, గరగు నృత్యాలు, లంబాడ నృత్యం, డప్పులు, కూచిపూడి, భరతనాట్యం తదితర శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు, కోలాటాలు ఏర్పాటు చేశారు. రెండో రోజు జనవరి 14 న నృత్య పోటీలు, కల్చరల్ డాన్స్ లు, స్కిట్స్, మ్యాజిక్ షో లు ఏర్పాటు చేశారు. అదేరోజు సాయంత్రం జీ తెలుగు సరిగమప విజేత యశస్వి కొండేపూడి లైవ్ మ్యూజిక్ కాన్సెర్ట్ ఏర్పాటు చేశారు.అలాగే చివరి రోజు జనవరి 15 న ఉదయం వంట పోటీలు, మెగా హౌసి ఏర్పాటు చేశారు. సాయంత్రం జబర్దస్త్ - హైపర్ ఆది టీం ప్రేక్షకులను అలరించనున్నారు. "ఢీ " అభి మాస్టర్ ,భూమికలు తమ నృత్య ప్రదర్శనలతో అలరిస్తారు. అనంతరం మంత్రి సుభాష్, అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ ల సందేశం అనంతరం పలు పోటీల్లో విజేతలైన వారికి బహుమతుల ప్రధానం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, మంత్రి సుభాష్, ఎంపీ హరీష్ చేతుల మీదుగా జరుగుతుంది.

# కాజులూరులో కోడిపందాలు – గుండాట జూదాలు నిషేధం





కాజులూరు తహశీల్దార్ ఠాగూర్.కాజులూరు, జనవరి 12( శ్రీచక్ర)మండల పరిధిలో సంక్రాంతి పురస్కరించుకుని కోడిపందాలు, గుండాట, జూదాల అశ్లీల నృత్యాలు వంటి ప్రదర్శనలుపై నిషేధ ఆజ్ఞలు ఉన్నట్లు గా మండల తాహసిల్దార్ జీ వి ఠాగూర్ తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, డబ్ల్యు.పి ప్రకారముకోడి పందాలు నిర్వహించుట జంతు హింస నివారణ చట్టం 1960 మరియు ఆంధ్రప్రదేశ్ గేమింగు యాక్టు 1974 పరిధిలోనికి వచ్చును కావున రాబోవు సంక్రాంతి సందర్భముగా ది 11.01.2026 నుండి 24.01.2026 వరకు కోడి పందెములు, జూదము, గుండాట మరియు అశ్లీల నృత్యాలు జరపరాదని జిల్లా కలక్టరు , జిల్లా మేజిస్ట్రేట్, కాకినాడ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి మరియు సబ్ డివిజినల్ మేజిస్ట్రేట్ రామచంద్రపురం అధికారులు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత నిభందనల ప్రకారము ఎవరైనా అనుమతి లేకుండా కోడి పందాలు, జూదము, గుండాట మరియు అశ్లీల నృత్యాలు జరిపినా, ప్రోత్సహించినా చట్టరీత్యా నేరము చేసిన వారరౌతారని. అలా చేసిన వారిపై జంతు హింస నివారణ చట్టం 1960 మరియు ఆంధ్రప్రదేశ్ గేమింగు యాక్టు 1974 క్రింద కేసు నమోదు చేసి చర్య తీసుకొనబడతాయనిని తెలిపారు.ఈవిషంపై సోమవారం కాజులూరు మండలములో పలు ప్రాంతములు తిరిగి తహసిల్దార్ ఇంచార్జీ సబ్ ఇన్స్పెక్టర్ తో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# జాతీయస్థాయిలో వైసీపీకి తగ్గిన బలం!

గుంటూరు, జనవరి 12, జాతీయ స్థాయిలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభావం తగ్గుతోంది. మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోర పరాజయం ఎదురైంది. కేవలం నలుగురు ఎంపీలు మాత్రమే గెలిచారు ఆ పార్టీ నుంచి. 175 అసెంబ్లీ స్థానాలకు గాను 11 చోట్ల మాత్రమే ఆ పార్టీ గెలిచింది. అయితే రాష్ట్రంలో శాసనమండలిలో, కేంద్రంలో రాజ్యసభలో ఆ పార్టీకి బలం ఉండేది. ఏపీలో అధికార పార్టీ కంటే ఎక్కువగా ఆ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువ. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చేసరికి ఏపీ శాసనమండలిలో ఆ పార్టీ బలం 38. రాజ్యసభలో 11 మంది ఎంపీలు ఉండేవారు. అయితే రాజ్యసభలో టిడిపికి కనీస ప్రాతినిధ్యం లేకపోయేది. మండలిలో సైతం ఓ పదిమంది ఎమ్మెల్సీలు మాత్రమే ఉండేవారు. అయితే ఇప్పుడు ఆ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం తగ్గిపోవడం విశేషంశాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 38 మంది ఎమ్మెల్సీలు ఉండేవారు. అయితే క్రమేపి ఆ సంఖ్య తగ్గుతోంది. ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. కూటమి పార్టీలో చేరారు. అయితే మండలి చైర్మన్ గా ఉన్న మోసేన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించలేదు. పెండింగ్ లో పెట్టారు. లేకుంటే ఓ పదిమంది ఎమ్మెల్యేల సంఖ్య తగ్గేది.

## కోటిపల్లి - ముక్తేశ్వరం రేవులో ఆన్‌లైన్ పేమెంట్ అమలు చేయాలి

రామచంద్రపురం ఆర్డీవోకు వినతి. రామచంద్రపురం, జనవరి 12( శ్రీచక్ర) ముక్తేశ్వరం-కోటిపల్లి రేవులల్లో నిత్యం ప్రయాణం చేస్తున్న ప్రయాణికుల కోసం డిజిటల్ పేమెంట్ యాప్ తో లావాదేవీలు జరపాలని రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిలకు వినతిపత్రం అందజేశారు. ఈమేరకు సోమవారం రామచంద్రపురం ఆర్డీఓ ఆఫీస్ లో వినతి పత్రాన్ని అందజేస్తూ చేస్తున్నక్యాష్ లేక ఇబ్బందులు పడుతున్న దూర ప్రాంత ప్రయాణికులకు డిజిటల్ పేమెంట్ ఆప్షన్ పెట్టాలని కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కోట శ్రీనివాసరావు, తదితరులు ఆర్డీవో డి. అఖిలని కలిసి వినతి పత్రం అందజేశారు.కె. గంగవరం మండలం కోటిపల్లి - ముక్తేశ్వరం రేవులో పంటి (ఫెర్రీ) నిర్వహణ రుసుమును కేవలం నగదు రూపంలోనే తీసుకోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అక్కడ ఆన్‌లైన్ పేమెంట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈసందర్భంగా ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కోటిపల్లి రేవును సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం అంతా డిజిటల్ మయం అయిందని, జేబులో డబ్బులు పెట్టుకుని తిరిగే రోజులు పోయాయన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, ప్రయాణికులు పంటి ఎక్కే సమయంలో చేతిలో చిల్లర లేక, ఏటిఎంలు అందుబాటులో లేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణం ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆన్‌లైన్ పేమెంట్ ఆప్షన్లను పెట్టాలని అక్కడి సిబ్బందికి సూచించారు.అదేవిదంగా ఈ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళుతున్నట్లు కోట శ్రీనివాసరావు తెలిపారు. ఈ విషయమై ఆయన రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి డి. అఖిలని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. సంక్రాంతి రద్దీ దృష్ట్యా భక్తులకు, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా కోటిపల్లి రేవులో డిజిటల్ పేమెంట్ విధానం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు.ఈ కార్యక్రమంలో కె. గంగవరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కే. ఉదయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దంగేటి నాగేశ్వరరావు, జిల్లా జనరల్ సెక్రెటరీ మెహతాబ్ ఖురేషి, నాయకులు చెల్లబోయిన మణికంఠ, కోట హరిచంద్ర ప్రసాద్, కొప్పిశెట్టి రామకృష్ణ, ఆలీ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రనీల్లో ఘనంగా మొట్ట మొదటిసారి
# యువజన దినోత్సవ వేడుకలు.




మార్కాపురం జనవరి 12 (. శ్రీ చక్ర)మార్కాపురం స్వామి వివేకానంద ఆలోచనలు యువతకు శక్తి, దిశానిర్దేశం చేసే మార్గదర్శకమని జాయింట్ కలెక్టర్ రోణంగి గోపాలకృష్ణ అన్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంలో తర్లపాడు రోడ్ లోని సాయి బాలాజీ పాఠశాల ఆవరణలో జిల్లా యువజన శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవనీ వేడుకలను మొట్టమొదటిసారి మార్కాపురం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రోణంగి గోపాలకృష్ణ హాజరయ్యారు. మొదట వివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని, జ్ఞానం, ఆత్మవిశ్వాసం, సేవాభావంతో సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. వివేకానంద బోధనలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని ఆత్మవికాసం, దేశాభివృద్ధి లక్ష్యంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా స్టెప్ ప్రోగ్రాం ఆఫీసర్ మాధవాచారి, డిప్యూటీ డిఇఓ, తహసిల్దార్ చిరంజీవి, డిప్యూటీ తాసిల్దార్ సమీరుల్లా, పాఠశాల డైరెక్టర్ ప్రకాష్ రావు, స్టెప్ జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఆనంద్ యూత్ సభ్యులు సాయి సుబ్బారావు, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా పులి శ్రీనివాసులు



ర్కాపురం జనవరి 12 ( శ్రీ చక్ర)మార్కాపురం రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కు నూతన జాయింట్ కలెక్టర్ గా పులి శ్రీనివాసులు.ఐ.ఎ.ఎస్నియమితులయ్యారుఈయన ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు.ఈయన గతంలో ప్రకాశం జిల్లా డిఆర్ఓ గా కూడా విధులు నిర్వహించారు.

# జిల్లా డి ఎమ్ హెచ్ వో గా వాణిశ్రీ బాధ్యతలు స్వీకరణ



మార్కాపురం. జనవరి 12 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారునిగా వాణిశ్రీ బాధ్యతలు చేపట్టారు.సోమవారం సాయంత్రం స్థానిక కోర్టు సెంటర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమెవిలేకరు లతో మాట్లాడుతూ నూతన జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ కృషి చేస్తారని అన్నారు.జిల్లాలోని అన్ని పిహెచ్సి సెంటర్లలో వైద్యులు ఒకరు అర తప్ప అందరూ ఉన్నారని అన్నారు. హెల్త్ క్లినిక్ల ద్వారా వైద్య సేవలు మరింత దగ్గరయ్యాయని అన్నారు. నూతన డిఎంహెచ్వోగాబాధ్యతలు స్వీకరిం చిన సందర్భంగా డాక్టర్ వాణిశ్రీకి డాక్టర్ కే. రాహుల్ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు డి. నాగేందర్ రెడ్డి మరియు వైద్యులు బొకే అందజేసి అభినందనలు తెలిపారు.

# వికాష్‌కు "స్వామి వివేకానంద స్ఫూర్తి" అవార్డు ప్రదానం!

**పలువురు అభినందనలు.వివేకానంద జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం కావాలి: అవార్డు గ్రహీత మద్దా వికాష్**




రామచంద్రపురం, జనవరి 12( శ్రీచక్ర)సేవాతత్పరుడు, మానవీయ విలువలు తెలిసి, సమాజంలో తనకంటూ సామాజిక సేవలో నేనున్నానంటూ ఆపన్నులకు భరోసా ఇస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎఫ్ సి ఐ డైరెక్టర్ మద్దా వికాస్ కు స్వామి వివేకానంద స్ఫూర్తి అవార్డు దక్కింది.ఈమేరకువిజయవాడలో హోటల్ ఐలాపురం కన్వెన్షన్ సెంటర్లో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో కాకినాడ జిల్లాకు చెందిన మద్దా వికాష్ కు స్వామి వివేకానంద 2026కు సంబంధించిన స్ఫూర్తిదాయక అవార్డు ప్రదానం చేశారు.సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతి, మానవతా సేవలు, సేవాభావంతో నిరంతరం చేస్తున్న విశేష కృషికి గాను ఈ అవార్డును ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, సంస్థ వ్యవస్థాపకులు అద్దంకి రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తానా పూర్వ అధ్యక్షులు, ఎన్.ఆర్.ఐ టి. డి. పి అమెరికా కో కోఆర్డినేటర్ కోమటి జయరాం చేతులమీదుగా మద్దా వికాష్ ఈ అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు , విశిష్ట అతిథిగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్రశేఖర్ హాజరయ్యారు., ఎన్నారై టిడిపి కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్,ఎ పి జానపద సంక్షేమ సంఘం చైర్మన్ మిరియాల వెంకట రమణయ్య,కళారత్న కత్తిమండ ప్రతాప్ తదితర రాజకీయ, విద్యా, సాంస్కృతిక, సామాజిక రంగ ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆదర్శాలను ఆచరణలో చూపిస్తూ మద్దా వికాష్ చేస్తున్న సేవలు యువతకుస్ఫూర్తిదాయకమని కొనియాడారు. విద్య,ఆరోగ్యం, పేదల సంక్షేమం, మానవీయ విలువల పరిరక్షణలో ఆయన చేస్తున్న సేవలు సమాజానికి దిశానిర్దేశకంగా నిలుస్తు న్నాయని పేర్కొన్నారు.అవార్డును స్వీకరించిన అనంతరం మద్దా వికాష్ మాట్లాడుతూ, ఈ గౌరవం తన ఒక్కరిది కాదని, తనతో పాటు పనిచేసిన ప్రతి వాలంటీర్, సేవాభిమానులు,శ్రేయోభిలాషులకు చెందిందని తెలిపారు, స్వామి వివేకానంద జీవిత చరిత్ర నేటి యువత ప్రతిఒక్కరూ తెలుసుకుని ఆయన ఆశయాలను పాటించాలని కోరారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, వనుం శ్రీనివాసరావు, పెంకే గోవిందరాజు, వనుం ఉపేంద్ర నాథ్, బి. ప్రవీణ్,ఊబా రమేష్ సన్నిహితులు,కుటుంబసభ్యులు వికాష్ కు ఈసందర్భంగా అభినందనలు తెలియజేసారు.

# స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగిద్దాం:తొగరు మూర్తి






రామచంద్రపురం, జనవరి 12 (శ్రీచక్ర)స్వామి వివేకానంద ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని కొనసాగించాలని తొగరు మూర్తి పేర్కొన్నారు.ఈమేరకు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణ ఏరియా హాస్పిటల్ నందు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన యువకులను మూర్తి అభినందించారు ఈ సందర్భంగా తొగరు మూర్తి మాట్లాడుతూ స్వామి వివేకానంద మాటల్లో యువత అంటే కేవలం శారీరక వయస్సు కాదు.ధైర్యం ఆత్మవిశ్వాసం త్యాగబుద్ధి మరియు సేవాభావంళఆయన అన్నమాటలు నేటికీ ప్రతీ హృదయంలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి.నాకు పదిమంది నిజాయితీగల యువకులు కావాలి ఈ దేశ స్వరూపాన్ని మార్చి వేస్తాను.ఇదీ యువశక్తిపై స్వామి వివేకానందకు ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనం.డిగ్రీలతోపాటు ఆత్మగౌరవం మన వ్యక్తిత్వంలో భాగం కావాలి,ఉద్యోగం ఒక ఆర్థిక అవసరం కావచ్చు కానీ ఉన్నతమైన ఉద్దేశం,సేవా భావం మన జీవన లక్ష్యం కావాలి అని స్వామి వివేకానంద పిలుపునిచ్చేవారు.ఈరోజు వారి కలలను నిజం చేస్తూ రక్తదానం ద్వారా ప్రాణదానం చేస్తున్న మీవంటి యువకులే అందరికీ ఆదర్శనీయులని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మీ రక్తదానం అత్యవసర సమయంలో పేషెంట్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.1893 సెప్టెంబర్ 11న అమెరికా చికాగో పట్టణంలో జరిగిన సమావేశానికి భారత ప్రతినిధిగా స్వామి వివేకానంద హాజరై మాట్లాడుతూ మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా అంటూ ఉపన్యాసం ప్రారంభించిన పదాలు వినగానే అమెరికా తో పాటు ప్రపంచ దేశాలన్నింటిలోనూ భారతదేశం పట్ల అమితమైన గౌరవం ఏర్పడింది.అంతటి ప్రతిభావంతశాలి ఆయన స్వామి వివేకానంద ను యువత ఆదర్శంగా తీసుకొని తమ లక్ష్యాలు నెరవేర్చుకుంటూ దేశభక్తి కలిగి త్యాగబుద్ధి కలిగి సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాన్ని ఏరియా హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రధర్, ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శేఖర్, నర్సింగ్ సూపరిండెండెంట్ జయప్రద, ఎన్జీవో సభ్యులు,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ చింతపల్లి వాసు, చక్రధర్, బి వాసు తదితరులు పాల్గొన్నారు.

# పాలకులు షాదీఖానా నిర్మాణంపై దృష్టి పెట్టాలి

**కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్‌డాక్టర్ షేక్ మహబూబ్ వలి షాదిఖానా నిర్మాణం గురించి ఏందుకు పట్టించుకోవటం లేదు**

మార్కాపురం జనవరి 12 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణం కంభం సెంటర్లోని షాదిఖానా నిర్మాణం రెండు దశాబ్దాలు గడిచిన ఇంతవరకు పూర్తి కాకపోవడం బాధాకరం. ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కేంద్రం అయినా మార్కాపురం పట్టణంలో సుమారు 25 వేలకు పైగా ముస్లింల చిరకాల కల అయినటువంటి షాది ఖానా నిర్మాణం పూర్తి చేసేది ఎప్పుడు అంటూ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మార్కాపురం పట్టణం లోని మరియు చుట్టుపక్కల పేద ముస్లింల ఇండ్ల వద్ద వివాహాలు చేసుకునేందుకు అవసరమైన స్థలం లేక కళ్యాణ మండపంలో వివాహాలు చేసుకొనే అవసరమైన ఆర్థిక స్తోమత లేక చాలీ చాలని ప్రదేశాల్లో వివాహాలుచేసుకోవాల్సిన పరిస్థితి నెలకింది.ఈ షాదిఖానా నిర్మాణం కోసం మూడు పర్యాయాలు శంకుస్థాపనలు చేసిన ఇంతవరకు షాదిఖాన నిర్మాణం పూర్తి కాకపోవడం చాలా బాధాకర మైన విషయం.మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి హయాంలో, మాజీ ఎమ్మెల్యే మరియు ప్రస్తుత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గారి హయాంలో, మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి గారి హయాంలో మూడుసార్లు ఈ షాదిఖానా నిర్మాణం కోసం శంకుస్థాపనలు జరిగాయి. ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి కోసం పాటుపడుతుందని చెప్పడం తప్ప ఈ రెండు పార్టీలు అధికారంలో వచ్చాక కూడా ఈ షాదిఖానా నిర్మాణం పూర్తి చేయకపోవడం ఏమిటి? ఈ షాదిఖానా మొదటి హయంలో శంకుస్థాపన చేసిన తర్వాత పుట్టిన పిల్లలకు ఓటు హక్కు కూడా లభించి వారు 2024 జనరల్ ఎలక్షన్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంటే మీరు గమనించగలరు దాదాపు రెండు దశాబ్దాలకు పైగా విషాదిఖాన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఇంతవరకు షాదిఖానా నిర్మాణం పూర్తి చేయలేకపోవడం మైనార్టీల పట్ల ఎంత అభిమానం ఉందో మనం గమనించాలి? మైనార్టీల సంక్షేమం కోసం మేము పాటుపడుతామంటూ చెప్పడం కాదు మీ కళ్ళ ముందు ఉంది ఈ పట్టణ ముస్లింల షాది ఖానా నిర్మాణం? గతంలో ఉన్న ప్రభుత్వం రెండు కోట్లు లేదా పైగా నిధులతో పైన భావన నిర్మాణ స్లాపు పైకప్పులు పనులు పూర్తి చేసింది.కూటమి ప్రభుత్వం పరిపాలన 18 నెలలు కావొస్తుందిమిగిలిన 42 నెలల సమయం కూటమి ప్రభుత్వం దగ్గర ఉంది. కూటమి ప్రభుత్వం మార్కాపురం జిల్లా కేంద్రంలోని మార్కాపురం పట్టణ ముస్లిం మైనారిటీల పట్ల శ్రద్ధ వహించి మార్కాపురం పట్టణంలోని షాదిఖానా నిర్మాణాన్ని పూర్తి చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ పేర్కొనడం జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా గారి ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా ఇంచార్జీ జాయింట్ కలెక్టర్ గారికి షాదిఖానా నిర్మాణ పనులు పూర్తి చేయాలని తమరు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి మైనారిటీ ల సమస్యలు పరిష్కరించ వలసిందిగా కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, షేక్ ఖాసిం, షేక్ రబ్బానీ, షేక్ ఇమ్రాన్, షేక్ అల్తాఫ్, పి.కరిముల్లా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మార్కాపురంలో మైనారిటీ గురుకుల కళాశాల పెట్టాలి..ఎం.పీ.జే
## గురుకుల కళాశాల ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలి యంపీజే.

మార్కాపురం జనవరి 12 ( శ్రీ చక్ర)మార్కాపురం:ఎన్నో.సంవత్సరాలుగా వెనుకబడిన ప్రకాశం పశ్చిమ ప్రాంతంలో మైనారిటీలకు విద్యాపరంగా సరైన సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయితే డిసెంబర్ 31, 2025 నుంచి ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురం ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం నూతన జిల్లాగా ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ ప్రాంతంలో ముస్లిం, క్రిష్టియన్ మైనారిటీలు అధికంగా ఉండటంతో ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ గురుకుల మైనారిటీ కళాశాలను ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నందున, ఇక్కడి ప్రాంత ప్రజల అవసరాల మేరకు తక్షణమే చర్యలు తీసుకోవాలని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ .ఈ సమస్యపై.స్థానికమార్కాపురంశాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి స్పందించి ఈ మధ్య జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ ప్రశ్నను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లి ఈ ప్రాంత అవసరాన్ని నొక్కి చెప్పారని, అయిన గురుకుల పాఠశాల గురించి ఇంతవరకు ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడకపోవడం శోచనీయం అని అన్నారు.దయచేసి ఈ ప్రాంత మైనారిటీ ప్రజల అవసరాలు, మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు మైనారిటీ గురుకుల కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఈరోజు మార్కాపురం జిల్లా మార్కాపురంలో జరిగిన మీకోసం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యంపీజే పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి, ఉపాధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నారాంబాబు

మార్కాపురం జనవరి 12 ( శ్రీచక్ర)మార్కాపురం వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన గిద్దలూరు.మాజిశాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.



# రోజూ కోడిగుడ్డు తింటున్నారా...అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!!



కోడిగుడ్లలో విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని కండరా ను బలంగా ఆరోగ్యంగా ఉంచేలా చేస్తాయి. ఇంకా దెబ్బతిన్న కణజాలాలను సరి చేస్తాయని నిపు లు చెబుతున్నారు. వీటిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కాగా, కోడిగుడ్లు తినటం పైన కొందరిలో కొన్ని అపోహలు ఉన్నాయి. అసలు రెగ్యలర్ గా తినచ్చా.. ఎన్ని తినాలి.. ఏ సమయంలో తినాలి అనే సందేహాల పైన నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. కోడిగుడ్లు శరీరానికి అనేక రకాలుగా ప్రయోజనాలు అందిస్తాయి. అదే సమయంలో కొందరికి సమస్యలకు కారణం అవుతాయి. సాధారణంగా హెల్దీగా ఉండేవారు రోజుకు ఒక ఉడకబెట్టిన కోడిగుడ్డును తినడం మంచిదేనని నిపుణుల సచన. అదే విధంగా కొందరిలో డైలీ ఎగ్‌ను తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. గుండె ఆరోగ్యానికి గుడ్లు మేలు చేసేవే అయినప్పటికీ వీటిని అధికంగా తీసుకోకుండి పరిమితంగా ఆహారంగా మార్చుకుంటే ప్రయోజనం ఉంటుంది. కోడిగుడ్డు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కోడిగుడ్డులో దాదాపు 180 నుండి 300 మిల్లీ గ్రాముల కొలె ట్రాల్ ఉంటుంది. ఇది అంతా కూడా పచ్చసొనలోనే ఉంటుంది. గుడ్డు తెల్లసొనలో కొలెస్ట్రాల్ ఉండదు. గుడ్డు గుండె ఆరోగ్యానికి మేలు చేసేదే అయినప్పటికీ వీటిని అధికంగా తీసుకోవడం వల్ల కొందరికి సమస్యలు వస్తాయి. దీంతో గుండె సమస్యలు ఉన్నవారు మాత్రం వైద్యుడి సలహా మేరకే కోడిగుడ్డు వినియోగించటం మంచింది. ఇక ఈ గుడ్లను చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్స్, శుద్ధి చేసిన పిండి వంటి వాటితో కలిపి కేక్స్, కుకీస్ వంటి ఆహారాలను కూడా తయారు చేస్తూ ఉంటారు. దీంతో ఈ క్యాలరీల రేటు మరింత పెరిగి ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. దీంతో, గుండెకు మేలు జరగడం పోయి గుండె జబ్బులు, అధిక బరువు, మధుమేహం, శరీరంలో కొలెస్ట్రాల్, ట్రై గ్లిజరాయిడ్ స్థాయిలు పెరగడం వంటి సమస్య ను ఎదుర్కోవాల్సి వస్తుంది. కనుక గుడ్లను తగిన మోతాదులో తీసుకోవడం కూడా చాలా అవసరం. కాగా.. ఐసీఎంఆర్, ఎన్ఐఎన్ చెబుతున్న ప్రకారం మనం రోజుకు 300 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్ కలిగిన ఆహారాలను తీసుకోవచ్చు. ఒక గుడ్డులో దాదాపు 180 నుండి 300 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుంది. కనుక మనం వారానికి 3 నుండి 4 గుడ్లను తీసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అలాగే గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉన్న వారు వారానికి 3 గుడ్లను తీసుకోవచ్చని.. సమస్యలు కనిపిస్తే మాత్రం వైద్యుల సలహా మేరకు మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు.

# ఉడుపి స్టైల్- 'మిరియాల చారు'.. ఇలా చేస్తే టేస్ట్ నెక్స్ట్ లెవెల్..



చలికాలంలో దగ్గు, జలుబు, గొంతునొప్పి తగ్గేందుకు మిరియాల చారు చాలామంది తయారు చేసుకుంటారు. మిరియాల చారు చాలా టేస్టీగానే కాకుండా జీర్ణక్రియను పెంపొందించడంలోనూ ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఘాటుగా టేస్టీగా ఉండే ఉడుపి స్టైల్?'మిరియాల చారు' ఎప్పుడైనా ట్రై చేశారా..? టమాటాలు, ఉల్లిపాయలు, వెల్లుల్లి, పచ్చిమిర్చి వంటివి కూడా అవసరం లేకుండా చాలా సింపుల్ గా ఈ చారును తయారీ చేసుకోవచ్చు. మిరియాల చారును ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? ఉడుపి స్టైల్?'మిరియాల చారు' తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. మిరియాలు ఒక టేబుల్?స్పూన్, ఎండుకొబ్బరి తురుము రెండు టేబుల్?స్పూన్ లు, ధనియాలు ఒక టేబుల్ స్పూన్, చింతపండు కొద్దిగా, జీలకర్ర అర టీ స్పూన్, మినపప్పు ఒకటిన్నర టేబుల్ స్పూన్, నెయ్యి కొద్దిగా, పసుపు అర టీస్పూన్, రాళ్ల ఉప్పు రుచికి తగినంత తీసుకోవాలి. 'మిరియాల చారు' తయారీ విధానం చూస్తే.. ముందుగా చింతపండును ఓ గిన్నెలో నానబెట్టాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసి గిన్నె పెట్టుకోవాలి. అందులో నెయ్యి వేయాలి. నెయ్యి కరిగిన తర్వాత మిరియాలను వేసి వేయించుకోవాలి. అందులో మినపప్పు, ధనియాలు వేసి తక్కువ మంటపై ఫ్రై చేసుకోవాలి. అవి వేగిన తర్వాత అందులో జీలకర్ర వేయాలి. చివరగా ఎండుకొబ్బరి తురుము వేసుకొని వేయించుకోవాలి. ఇప్పుడు మిక్సీ జార్ తీసుకుని అందులో వేయించిన మిరియాల మిశ్రమం, నీళ్లు వేసుకోవాలి. కాస్త బరకగా పేస్ట్ మాదిరి గ్రైండ్ చేసుకోవాలి. ఇప్పుడు నానబెట్టిన చింతపండు గుజ్జును తీయాలి. ఇప్పుడు రసం తయారీకి స్టవ్ మీద మిరియాలు వేయించుకున్న కడాయినే పెట్టి అందులో ముందుగా పెట్టుకున్న చింతపండు రసం పోయాలి. తర్వాత అందులో పసుపు, తగినన్ని నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు వేసి ఒక పొంగు వచ్చేంత వరకూ మరిగించుకోవాలి.మిరియాలను మిరియాలు మిరియాల జీవనశైలి చిట్కాలు ఆ మిశ్రమంలో బెల్లం తురుము, గ్రైండ్ చేసి పెట్టుకున్న మిరియాల పేస్టు వేయాలి. అలా 3 నుంచి 4 నిమిషాల పాటు బాగా మరగనివ్వాలి. ఈ క్రమంలో తాలింపు రెడీ చేసుకోవాలి. చిన్న గిన్నె పెట్టుకుని అందులో నెయ్యి వేయాలి. నెయ్యి కరిగిన తర్వాత అందులో ఆవాలు,కరివేపాకు, ఇంగువ వేసి కలిపి పోపు చేయాలి. ఇప్పుడు తాలింపును రసంలో వేసి ఒకసారి కలిసేలా మిక్స్ చేసుకోవాలి. అంతే ఉడుపి స్టైల్?'మిరియాల చారు' రెడీ అయినట్టే..

# శనగపిండి లేకుండా ఇన్స్టెంట్ గా చేసుకునే మినప జంతికలు.. ఇలా చేస్తే సూపర్ టేస్ట్!



సంక్రాంతి పండుగకు దాదాపు అందరి ఇళ్లలోనూ పిండివంటలు ఘుమఘుమలాడతాయి. అయితే చాలామంది శనగపిండితో తయారు చేసిన పిండి వంటలు తినడానికి ఇబ్బంది పడతారు. శనగపిండితో తయారు చేసిన పిండి వంటలు కడుపు ఉబ్బరానికి దారితీస్తాయని, ఎసిడిటీకి, గ్యాస్ కు కారణమవుతాయని భావిస్తారు. అయితే అలాంటి సమస్య లేకుండా శనగపిండితో కాకుండా, మినప్పిండితో ఇన్స్టెంట్ గా తయారు చేసుకునే జంతికలు కొలతల ప్రకారం ఏవిధంగా తయారు చేయాలో తెలుసుకుందాం. కావలసిన పదార్థాలు మినప పిండి- ఒక కప్పు బియ్యం పిండి- రెండు కప్పులు వెన్న లేదా నెయ్యి- రెండు టేబుల్ స్పూన్లు వాము- ఒక టేబుల్ స్పూన్ జీలకర్ర- ఒక టేబుల్ స్పూన్ నువ్వులు- ఒక టేబుల్ స్పూన్ ఉప్పు- తగినంత నీరు- అవసరానికి సరిపడా నూనె- జంతికలు వేపటానికి తగినంత తయారీ విధానం ఒక పెద్ద పాత్రలో మినప పిండి, బియ్యం పిండి, ఉప్పు, వాము, జీలకర్ర, నువ్వులు వేసి బాగా కలపాలి. ఇప్పుడు వెన్న కానీ నెయ్యి కానీ వేసి వేళ్ళతో ముద్దలాగా సాఫ్ట్ గా కలుపుకోవాలి. కొద్దికొద్దిగా నీరు పోస్తూ మరీ గట్టిగాను, మరీ పలుచగా లేకుండా జంతికల గొట్టంలో ఒత్తుకునే విధంగా పిండిని కలుపుకోవాలి. స్టవ్ పైన కడాయి పెట్టుకుని నూనె వేడి చేసి మీడియం మంటపైన జంతికలు వేసుకోవాలి. ఇలా చేస్తే జంతికలు క్రిస్పీగా, రుచిగా పిండిని జంతికల గొట్టంలో నింపి స్టవ్ పైన కాలుతున్న నూనెలో వేయాలి. దీనిని నెమ్మదిగా తిప్పుతూ బంగారురంగు వచ్చేవరకు వేయించుకోవాలి. బంగారు రంగు వచ్చిన తర్వాత నిదానంగా తీసి ఒక టిష్యూ పేపర్ పైన ఉంచాలి. ఇలా చేస్తే అదనంగా ఉన్న నూనె టిష్యూ పేపర్ కు పీల్చుకుంటుంది. జంతికలు బాగా రావాలంటే పిండిలో నెయ్యి లేదా వెన్న తప్పనిసరిగా వేయాలి. బాగా క్రిస్పీగా ఉండటం కోసం ఇది ఉపయోగపడుతుంది. ఈ జాగ్రత్తలతో వండండి స్టవ్ బాగా హైలో పెట్టి నూనెను విపరీతంగా వేడి చేస్తే జంతికల రుచిలో మార్పు ఉంటుంది. కాబట్టి జంతికలు ఎప్పుడు మీడియం ఫ్లేమ్ లో పెట్టుకొని కాల్చుకోవాలి. పిండి చాలా పలుచగా లేదా గట్టిగా ఉండకుండా చూసుకోవాలి ఇలా తయారు చేసిన జంతికలను పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడిన డబ్బాలో పెట్టుకుంటే 10 నుండి 12 రోజుల పాటు నిల్వ ఉంటాయి. హ్యాపీగా పిండి వంటల రుచులతో పండుగ శనగపిండిని ఉపయోగించకుండా మినప్పిండితో తయారుచేసిన ఈ జంతికలు రుచిలో సూపర్ గా ఉంటాయి. తినడానికి క్రిస్పీ గాను ఉంటాయి. మరెందుకు ఆలస్యం ఈ సంక్రాంతి పండుగకి మినప్పిండి జంతికలు తయారు చేసుకోండి. కుటుంబ సభ్యులే కాదు, బంధువులకు పెట్టి పండుగను హ్యాపీగా పిండి వంటల రుచులతో చేసుకోండి.

# సంక్రాంతి స్పెషల్: ప్రతి ఇంట్లో తప్పనిసరిగా చేసే వంటకం ఇదే..!



సంక్రాంతి పండగ స్పెషల్.. కలగాయ కూర. పండుగ రోజున దేవునికి, మన పూర్వీకులకు నైవేద్యంగా దీన్ని సమర్పించడం ఆనవాయితీ. ఉల్లిపాయలు, వెల్లుల్లి లేకుండా తయారుచేసే ఈ కూర తీపి-పులుపు రుచుల కలయిక. ఇందులో వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలను వినియోగించడం వల్ల అటు ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. పండగ సంప్రదాయాన్ని పాటిస్తూనే ఆరోగ్యపరంగా ప్రయోజనం పొందవచ్చు. ఎరుపు గుమ్మడి, బెల్లం, చిలగడదుంపల వల్ల తీపి రుచి వస్తే, చింతపండు, టమాటోల వల్ల సహజమైన పులుపు చేరుతుంది. కందగడ్డ, ములక్కాడలు, క్యారెట్లు, చిక్కుడుకాయ వంటి వివిధ కూరగాయలతో ఈ వంటకం పోషక విలువలతో కూడి ఉంటుంది.అన్నంతో పాటు దోసె, ఇడ్లీ, చపాతీలతో కూడా కలగయ కూర ఎంతో రుచిగా ఆస్వాదించవచ్చు. మరిన్ని కనుగొనండి అంతర్జాతీయ వార్తా కవరేజ్ తాజా వార్తల ఛానెల్ ఆరోగ్య ఉత్పత్తులు ఎన్నారై పెట్టుబడి అవకాశాలు ఈ కలగూర తయారీకి కావలసినవి: ముక్కలుగా తరిగిన ఎర్ర గుమ్మడికాయ (1 కప్పు) చిలగడదుంప (1 కప్పు), కందగడ్డ (1/2 కప్పు) చిక్కుడుకాయ (1/2 కప్పు), క్యారెట్ (1 కప్పు) ములక్కాడలు (1 కప్పు - 4-5 ముక్కలుగా) పచ్చి అరటికాయ (1/2 కప్పు) వంకాయ (1 కప్పు). అదనపు పదార్థాలు: "ఉడికించిన అనపకాయలను తీసుకోండి చాలు.." 10 కరివేపాకు రెబ్బలు 1-2 పచ్చిమిర్చి 5-6 టేబుల్‌స్పూన్లు చింతపండు గుజ్జు 1/4 కప్పు బెల్లం, 1/2 టీస్పూన్ ఆవాలు 1/2 టీస్పూన్ జీలకర్ర 2 ఎండుమిర్చి రుచికి ఉప్పు 1 టీస్పూన్ కారం 1/2 టీస్పూన్ పసుపు చిటికెడు ఇంగువ 4 టేబుల్‌స్పూన్లు నూనె 1/4 కప్పు నీరు (చిక్కదనానికి) అలంకరణకు తరిగిన కొత్తిమీర. తయారీ విధానం: ముందుగా ఒక పాత్రలో నూనె వేడిచేసి, ఆవాలు వేసి చిటపటలాడనివ్వాలి. ఆ తర్వాత జీలకర్ర, ఎండుమిర్చి, ఇంగువ, కరివేపాకు వేసి 30 సెకన్లు పాటు వేయించాలి. ఇప్పుడు తరిగిన కూరగాయలన్నీ (గుమ్మడికాయ నుండి ములక్కాడల వరకు) చేర్చి, ఉప్పు, పసుపు, కారం వేసి బాగా కలపాలి. మూత పెట్టి మధ్యస్థ మంటపై సుమారు 7-8 నిమిషాలు ఉడికించాలి. ఉడికిన కూరగాయల్లో చింతపండు గుజ్జు, బెల్లం, నీరు కలిపి బాగా గలపాలి. మళ్ళీ మూత పెట్టి, కూర చిక్కబడే వరకు (సుమారు 5-7 నిమిషాలు) ఉడికించండి. చివరగా, తరిగిన కొత్తిమీరతో అలంకరించి, వేడివేడిగా ఆవిరి అన్నంతో వడ్డించండి.

# ఉసిరికాయ ఆవ నిల్వ పచ్చడి ఇలా చేస్తే అద్భుతం.. తింటే మీకు ఆరోగ్యం!

ఇది శీతాకాలం .. ఉసిరికాయల సీజన్. ఈ సీజన్ లో ఉసిరికాయతో తయారు చేసే ఆవ నిల్వ పచ్చడి చేసుకుని తింటే సూపర్ గా ఉంటుంది. ఇది రుచికే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. రోజూ అన్నంలో కొద్దిగా తింటే శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. మరి ఉసిరికాయ ఆవ పచ్చడి ఎలా తయారు చెయ్యాలి, దాంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి? తెలుసుకుందాం. ఉసిరికాయ ఆవ నిల్వ పచ్చడి తయారీ విధానం కావలసిన పదార్థాలు ఉసిరికాయలు - 1 కిలో ఆవ పొడి - 200 గ్రాములు ఎండు మిరపకాయలు - 150 గ్రాములు ఉప్పు - 150 గ్రాములు అవసరానికి సరిపడా మెంతులు - 2 టేబుల్ స్పూన్లు ఆవాలు - 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి - 1 కప్పు నువ్వుల నూనె - 250 మిల్లీలీటర్లు మరిన్ని కనుగొనండి ఆవాలు పచ్చడి పచ్చడితో ఆరోగ్యానికి ఉసిరికాయ ఆరోగ్యం ఉసిరి ఆరోగ్య తయారీ విధానం ముందుగా ఉసిరికాయలను బాగా కడిగి నీరు లేకుండా ఆరబెట్టాలి. తడి లేకుండా తుడుచుకుని ఆరబెట్టాలి. ఆ తరువాత ఉసిరికాయలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. ఎండు మిరపకాయలు, మెంతులు, ఆవాలు వేర్వేరుగా వేపి మెత్తని పొడిగా చేసుకోవాలి. ఒక పెద్ద పాత్రలో ఉసిరికాయ ముక్కలు, ఉప్పు, ఆవ పొడి, మిరప పొడి మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. ఇలా ఉంచితే బాగా నిల్వ ఉంటుంది కొన్ని వెల్లుల్లి కచ్చాబచ్చాగా దంచి, కొన్ని పొట్టు తీసి వేసుకోవాలి.చివరగా నువ్వుల నూనె పోసి మిశ్రమాన్ని సమంగా కలిసేలా కలపాలి. ఈ పచ్చడిని శుభ్రమైన, పొడి గాజు సీసాలో నింపి మూత పెట్టి ఊరనివ్వాలి.3 నుండి 4 రోజులు ఎండలో లేదా గాలి తగిలే చోట ఉంచితే పచ్చడి బాగా నిల్వ ఉంటుంది. ఉసిరికాయ ఆవ పచ్చడి ఆరోగ్య ప్రయోజనాలు ఉసిరికాయ ఆవ పచ్చడితో జీర్ణశక్తి పెరుగుతుంది: ఉసిరికాయలోని సహజ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీంతో రోగనిరోధక శక్తి బలపడుతుంది: విటమిన్ అ అధికంగా ఉండడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఉసిరికాయ ఆవ పచ్చడి తింటే కంటి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.



జుట్టు, చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది: ఉసిరి జుట్టు రాలడాన్ని తగ్గించి చర్మానికి కాంతినిస్తుంది.కానీ వీరు ఎక్కువ తినొద్దు షుగర్ నియంత్రణకు సహకారం అందిస్తుంది. అన్నంతో పాటు ఉసిరికాయ ఆవ పచ్చడి తింటే జీర్ణం సులభమవుతుంది. మసాలా తక్కువగా, ఉప్పు మితంగా ఉంటే రోజువారీ ఆహారంలో చేర్చుకోవచ్చు. అయితే అల్సర్, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు ఎక్కువగా ఈ ఉసిరికాయ ఆవ పచ్చడిని తినకూడదు.

# స్పోర్ట్స్ న్యూస్

# సుందర్ ఔట్.. మరో గంభీర్ ఫేవరేట్ ప్లేయర్‌కు చోటు!

న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో గాయపడిన వాషింగ్టన్ సుందర్ మిగిలిన రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ విషయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సోమవారం అధికారికంగా ప్రకటించింది. అతని స్థానంలో ఆశ్చర్యకరంగా ఢిల్లీ యువ ఆటగాడైన ఆయుష్ బదోనిని ఎంపిక చేసింది. షెహ్‌బాజ్ అహ్మద్‌కు అవకాశం దక్కుతుందని అంతా భావించగా.. సెలెక్టర్లు మాత్రం ఆయుష్ బదోనిని ఎంపిక చేశారు. ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున బరిలోకి దిగే ఆయుష్ బదోని అభిమానులకు సుపరిచితమే.'న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో బౌలింగ్ సందర్భంగా పక్కటెముకల కింది భాగంలో నొప్పి వస్తుందని భారత ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ మెడికల్ టీమ్‌కు తెలియజేశాడు. మ్యాచ్ అనంతరం అతనికి స్కానింగ్ తీసారు.




ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం కోసం బీసీసీ మెడికల్ టీమ్ వేచి చూస్తుంది. ఈ వన్డే సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లకు సుందర్ దూరమయ్యాడు. అతని స్థానంలో ఆయుష్ బదోనిని భారత పురుషుల సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. రెండో వన్డే జరిగే రాజ్‌కోట్‌లో బదోని భారత జట్టుతో కలవనున్నాడు.'అని బీసీసీఐ తమ ప్రకటనలో పేర్కొంది.తొలి వన్డేలో సుందర్ ఐదు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసి 5.40 ఎకానమీతో 27 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన సుందర్.. కేఎల్ రాహుల్‌కు అండగా నిలిచాడు. 7 పరుగులతో అజేయంగా నిలిచాడు.సుందర్ స్థానంలో ఆయుష్ బదోనిని ఎంపిక చేయడంపై సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గంభీర్ సూచనలతోనే బదోనిని సెలెక్టర్లు ఎంపిక చేశారనే వాదన వినిపిస్తోంది. గతంలో బదోనిని గంభీరే ఐపీఎల్‌కు పరిచయం చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్‌కు మెంటార్‌గా ఉన్న సమయంలో ఈ ఢిల్లీ ఆటగాడిని వేలంలో కొనుగోలు చేయడంతో పాటు తుది జట్టులో ఆడించాడు. ఐపీఎల్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన బదోని.. దేశవాళీ క్రికెట్‌లో ఢిల్లీకి ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. బదోని బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్ కూడా చేయగలడు. అయితే ఇటీవల జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో అతను పెద్దగా రాణించలేదు. 4 మ్యాచ్‌లు ఆడి 16 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో 4 వికెట్లు మాత్రమే తీసాడు.శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్(వైస్ కెప్టెన్), ఆయుష్ బదోని, రవీంద్ర జడేజా, మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ధ్రువ్ జురెల్, నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్.

## కోహ్లీ కాదు.. అతని వల్లే గెలిచాం: కేఎల్ రాహుల్

టెయిలెండర్ హర్షిత్ రాణా దూకుడైన బ్యాటింగ్‌తోనే న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో విజయం సాధించామని టీమిండియా వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ అన్నాడు. తీవ్ర ఒత్తిడిలో హర్షిత్ రాణా భారీ షాట్లు ఆడటం జట్టు విజయానికి కలిసొచ్చిందన్నాడు. ముఖ్యంగా అతని హిట్టింగ్ తనపై ఒత్తిడిని తగ్గించిందని తెలిపాడు.మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వడోదర వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందిన సంగతి తెలిసిందే. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్(21 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 29 నాటౌట్) అద్భుతమైన ఫినిషింగ్‌తో టీమిండియా విజయాన్నందుకుంది. భారీ సిక్సర్‌తో రాహుల్ ఈ మ్యాచ్‌ను ముగించడం విశేషం.301 పరుగుల భారీ లక్ష్య చేధనలో విరాట్ కోహ్లీ(91 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 93)క్రీజులో ఉ




ండేవరకు టీమిండియా విజయం లాంఛనమేనని అంతా అనుకున్నారు. కానీ జెమిసన్ కోహ్లీతో పాటు జడేజా, శ్రేయస్ అయ్యర్‌ను పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన హర్షిత్ రాణా(23 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 29) దూకుడుగా ఆడి విజయానికి బాటలు వేసాడు. అతను ఔటైనా సుందర్ సాయంతో రాహుల్ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు.ఈ విజయానంతరం మాట్లాడిన రాహుల్.. హర్షిత్ రాణాపై ప్రశంసల జల్లు కురిపించాడు. అతని హిట్టింగ్ వల్లే ఛేజింగ్ సులువైందని అభిప్రాయపడ్డాడు. 'హర్షిత్ రాణా అద్భుతంగా బ్యాటింగ్ చేసి నాపై ఒత్తిడి తగ్గించాడు. ముఖ్యంగా అతని హిట్టింగ్ వల్ల ఈ ఛేజింగ్ సులువైంది. లక్ష్యం పెద్దది కాకపోవడంతో నేను ప్రశాంతంగా ఆడాను. ఈ స్థాయిలో 90 శాతం సందర్భాల్లో ఓవర్‌కు 6 లేదా 6.5 పరుగులు చేయాలని జట్టు ఆశిస్తుంది.గాయం కారణంగా వాషింగ్టన్ సుందర్ పరిగెత్తలేడనే విషయం నాకు తెలియదు. కానీ అతను బంతిని బాగా టైమ్ చేశాడు. డాట్ బాల్స్ పెరగకుండా మేం జాగ్రత్త పడ్డాం. పిచ్ 100 ఓవర్ల పాటు ఒకేలా ఉంది. కొత్త బంతితో బ్యాటింగ్ చేయడం ఈజీగా అనిపించింది. రోహిత్, గిల్, కోహ్లీ భాగస్వామ్యాలు సరైన వేగాన్ని అందించాయి. తర్వాత పిచ్ నెమ్మదించినప్పటికీ టాప్ బ్యాటర్లు మా పనిని సులువు చేశారు. న్యూజిలాండ్‌తో చాలా మ్యాచ్‌లు ఆఖరి ఓవర్ వరకు వెళ్లాయి. వారు ఎలాగైనా తిరిగి పుంజుకుంటారు. తదుపరి మ్యాచ్‌ల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను.'అని కేఎల్ రాహుల్ చెప్పుకొచ్చాడు.

## అతని కోసమే అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించలేదు: శుభ్‌మన్ గిల్

మహమ్మద్ సిరాజ్ కోసమే న్యూజిలాండ్‌తో తొలి వన్డేలో అర్ష్‌దీప్‌సింగ్‌ను ఆడించలేదని టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. ఎక్కువగా వన్డే మ్యాచ్‌లు లేకపోవడంతో ఆటగాళ్లను రొటేట్ చేస్తున్నామని స్పష్టం చేశాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వడోదర వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది.సౌతాఫ్రికాతో జరిగిన గత వన్డే సిరీస్‌లో అర్ష్‌దీప్ సింగ్ మెరుగైన ప్రదర్శన చేసినా అతన్ని పక్కనపెట్టడం ఏంటి? అనే ప్రశ్నలు వచ్చాయి. గంభీర్ తన ఫేవరేట్ ప్లేయర్లు హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణల కోసం అర్ష్‌దీప్ సింగ్‌కు అన్యాయం చేస్తున్నాడనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఉన్న అర్ష్‌దీప్‌ను ఇలా పక్కనపెడితే అతని రిథమ్ దెబ్బతిని, ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని అశ్విన్ వంటి మాజీ క్రికెటర్లు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ సింగ్ వ్యవహారంపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ప్రశ్నించగా.. అతను వివరణ ఇచ్చాడు. ఆటగాళ్ల రొటేషన్ పాలసీలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశాడు. తన వ్యక్తిగత ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేసిన గిల్.. విరాట్ కోహ్లీపై ప్రశంసల జల్లు కురిపించాడు. బ్యాటింగ్‌ను కోహ్లీ చాలా సులువు చేస్తున్నాడని తెలిపాడు. వాషింగ్టన్ సుందర్‌కు సైడ్ స్ట్రెయిన్ గాయమైందని, స్కానింగ్ తర్వాతే క్లారిటీ వస్తుందని చెప్పాడు.'ఛేజింగ్‌లో జట్టు విజయానికి తోడ్పడటం అందించడం గొప్ప అనుభూతినిస్తుంది. క్రీడాకారులు అంతా ప్రస్తుతం జరుగుతున్న దానిపై ఫోకస్ పెట్టడం చాలా ముఖ్యం. నేను కూడా అదే చేయడానికి ప్రయత్నిస్తాను. ప్రస్తుతం కోహ్లీ బ్యాటింగ్‌ను చాలా సులువు చేస్తున్నాడు. ఇలాంటి పిచ్‌లపై ఇన్నింగ్స్ ప్రారంభించడం కష్టం. కోహ్లీ బ్యాటింగ్‌ను అనుకరించడం కూడా అంత సులువు కాదు.అతను ఇలాగే పరుగులు చేస్తూ ఉండాలని ఆశిస్తున్నా. గత సిరీస్‌లో అర్ష్‌దీప్ సింగ్ బాగా రాణించాడు. ఆ సిరీస్‌లో సిరాజ్ లేడు. ఎక్కువ వన్డే మ్యాచ్‌లు కూడా లేవు కాబట్టి ఆటగాళ్లను రొటేట్ చేయాలనుకున్నాం. అందులో భాగంగానే తొలి వన్డేలో అర్ష్‌దీప్ సింగ్‌కు విశ్రాంతి ఇచ్చి సిరాజ్‌ను ఆడించాం. వాషింగ్టన్ సుందర్‌కు సైడ్ స్ట్రెయిన్ గాయమైంది. స్కానింగ్ తర్వాతే అతని గాయం తీవ్రత తెలియనుంది.'అని కేఎల్ రాహుల్ చెప్పుకొచ్చాడు.




## ఫ్రాంచైజీ క్రికెట్‌లో 19 ఏళ్ల కుమారుడితో.. చరిత్ర సృష్టించిన ఆల్‌రౌండర్..!



క్రికెట్ దిగ్గజాల వారసులు జూనియర్ స్థాయిలో రాణించడం చూశాం. అయితే.. తండ్రీకొడుకులు ఒకే జెర్సీతో మైదానంలోకి దిగడం మాత్రం చాలా అరుదైన విషయం. ఈ అపురూపమైన ఘట్టానికి బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ వేదికైంది. సోమవారం నొకాలీ ఎక్స్‌ప్రెస్ జట్టు తరుఫున అఫ్గనిస్థాన్ ఆల్‌రౌండర్ మొహమ్మద్ నబీ (ఓనీష్ట్రజీఎజీట ఔజీఎతి), అతడి కుమారుడు హసన్ ఇసాఖిల్ (కలిసి ఆడారు. తద్వారా ఫ్రాంచైజీ క్రికెట్‌లో కలిసి ఆడిన తండ్రీకొడుకులుగా నబీ, ఇసాఖిల్ చరిత్ర సృష్టించారు.మ్యాచ్‌కు ముందు నబీ చేతుల మీదుగా డెబ్యూట్ క్యాప్ అందుకున్నాడు. తండ్రి వారసత్వాన్ని కొనసాగించిన హసన్ విధ్వంసక ఆటతో రెచ్చిపోయాడు. నబీ మాదిరిగానే అతడు బ్యాట్‌ను కాస్త వంచి పట్టుకొని.. ఫ్లిక్, సొగసైన పుల్ షాట్లతో అలరించాడు. ఢాకా క్యాపిటల్స్ బౌలర్లను భయపెడుతూ 60 బంతుల్లో ఏడు ఫోర్లు, ఐదు సిక్సర్లతో 93 రన్స్ కొట్టాడు.మొదట సౌమ్యా సర్కార్‌తో కలిసి హసన్ 101 రన్స్ జోడించాడు. అనంతరం 14వ ఓవర్‌లో నబీ క్రీజులోకి వెళ్లాడు. తండ్రి కొడుకులు దూకుడుగా ఆడి నాలుగో వికెట్‌కు 53 పరుగులు రాబట్టారు. కుమారుడితో కలిసి ఫ్రాంచైజీ క్రికెట్‌లో ఆడడాన్ని నబీ ఎంతగానో ఆస్వాదించాడు. మ్యాచ్ అనంతరం మీడియా సమావేశంలో అతడు పుత్రోత్సాహంతో ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

## రెండో పెళ్లి చేసుకున్న మాజీ స్పిన్నర్.. 'మై మిస్సింగ్ పీస్' అంటూ పోస్ట్..!

: ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్‌రెండో పెళ్లి చేసుకున్నాడు. 43 ఏళ్లున్న పనేసర్ ఈమధ్యే సుబ్రినా జోహల్‌ను మనువాడాడు. తమ వివాహ ఫొటోను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పంచుకున్నాడు. మై మిస్సింగ్ పీస్ అని క్యాప్షన్ పెట్టాడీ వెటరన్. ఆమె పోస్ట్ అలా జరిగిపోయింది. కొత్త అధ్యాయం ప్రారంభించబోతున్నాం అని కామెంట్




రాసింది. దాంతో, కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఒకప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంగ్లండ్ విజయాల్లో కీలకమైన పనేసర్ మొదటి భార్య పేరు గురుశరన్ రత్రా. 31 ఏళ్ల వయసులో ఆమె నుంచి ఈ దిగ్గజ స్పిన్నర్ విడాకులు తీసుకున్నాడు. అప్పటి నుంచి ఒంటరిగానే ఉన్న అతడు.. 12 ఏళ్ల తర్వాత రెండో పెళ్లితో వార్తల్లో నిలిచాడు. అతడు మనువాడిన సుబ్రినా ఒర్చర్డ్ మీడ్ అకాడమీకి ప్రిన్సిపల్‌గా సేవలందిస్తోంది.భారత గడ్డపై 17 వికెట్లుభారత సంతతికి చెందిన మాంటీ పనేసర్ ఇంగ్లండ్ తరపున 2006లో అరంగేట్రం చేశాడు. మూడు ఫార్మాట్లలోనూ తన ముద్ర వేసిన మాంటీ.. టెస్టుల్లో 167, వన్డేల్లో 24, టీ20ల్లో రెండు వికెట్లు తీశాడు. ఇంగ్లండ్ జట్టు 2012-13లో భారత గడ్డపై సిరీస్ గెలుపొందడంలో పనేసర్ కీలక పాత్ర పోషించాడు. మూడు మ్యాచుల్లో 17 వికెట్లు.. ఇందులో రెండు ఐదు వికెట్ల ప్రదర్శనతో టీమిండియాకు షాకిచ్చాడు. వీడ్కోలు అనంతరం కామెంటేటర్‌గా కొనసాగుతున్న పనేసర్.. ఇటీవల యాషెస్ సిరీస్(ఒబష్త్రవబ ావతీతివబ)లో ఇంగ్లండ్ దారుణ ఓటమిపై స్పందించాడు. ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి మాత్రమే ఇంగ్లండ్‌ను గెలుపు తోవ తొక్కించగలడని పేర్కొన్నాడు.

## వాషింగ్టన్ సుందర్ ఔట్.. వన్డే జట్టులోకి ఆయుష్ బదోని

న్యూఢిల్లీ: టీమిండియా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్.. న్యూజిలాండ్‌తో వడోదరలో జరిగిన తొలి వన్డేలో గాయపడ్డ విషయం తెలిసిందే. అతని పక్కటెముకల్లో తీవ్ర గాయమైంది. ఈ నేపథ్యంలో కివీస్‌తో జరిగే వన్డే సిరీస్ నుంచి అతన్ని తప్పించారు. రెండు జట్ల మధ్య మరో రెండు వన్డేలు జరగాల్సి ఉన్నది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 5 ఓవర్లు వేసి 27 రన్స్ ఇచ్చిన సుందర్ .. గాయం వల్ల మళ్లీ ఫీల్డింగ్ చేయలేదు. అయితే బ్యాటింగ్ కోసం మాత్రం అతను 8వ నెంబర్‌లో ఎంట్రీ ఇచచాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు



అతను.పరుగెత్తడానికి ఇబ్బంది పడ్డా.. గెలుపు కోసం సుందర్ క్రీజ్‌లోకి దిగాల్సి వచ్చింది. కీలక దశలో అతను రాహుల్‌కు అండగా నిలిచాడు. ఎడమ వైపు పక్కటెముకల్లోని కింద భాగంలో సుందర్ నొప్పితో బాధపడుతున్నాడని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. కివీస్‌తో వన్డే సిరీస్‌కు ఎంపికై గాయపడ్డ మూడవ ప్లేయర్‌గా సుందర్ నిలిచాడు. వికెట్‌కీపర్,బ్యాటర్ రిషబ్ పంత్ వెన్ను నొప్పి కారణంగా వన్డే సిరీస్ నుంచి తప్పుకున్నాడు. ఇక బ్యాటర్ తిలక్ వర్మ కు సర్జరీ కావడం వల్ల అతను కూడా వన్డే సిరీస్‌కు దూరం అయ్యాడు.ఫస్ట్ వన్డేలో ఇండియా నాలుగు వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని నమోదు చేసింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో ఆయుష్ బదోనిని తీసుకున్నారు. రాజ్‌కోట్‌లో కివీస్‌తో జరిగే రెండో వన్డే కోసం జట్టుతో బదోని కలవనున్నాడు.

## తొలి వన్డేలో బంగ్లాదేశ్ అంపైర్.. చిక్కుల్లో బీసీబీ!

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌లో ఆడటం తమ ఆటగాళ్లకు సురక్షితం కాదని, తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బీసీబీ) ఐసీసీని కోరింది. అయితే ఈ విన్నపాన్ని ఐసీసీ తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ గ్రూప్ మ్యాచ్‌లు కోల్‌కతా, ముంబై వేదికగా ఆడాల్సి ఉంది.అయితే ఆ మ్యాచ్‌లను చెన్నై, తిరువనంతపురంకు తరలిస్తామని ఐసీసీ సూచించగా.. బీసీబీ తిరస్కరించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో బంగ్లాదేశ్‌కు చెందిన అంపైర్ సర్ఫుద్దౌలా సైకత్.. ఆదివారం వడోదర వేదికగా జరిగిన భారత్ వర్సెస్ న్యూజిలాండ్ తొలి వన్డేకు విధులు నిర్వర్తించడం చర్చనీయాంశమైంది.ఓవైపు తమ ఆటగాళ్లకు రక్షణ ఉండదని బీసీబీ వాదిస్తుండగా.. మరోవైపు ఆదేశానికి చెందినే వ్యక్తే ఎలాంటి ఇబ్బంది లేకుండా అంపైరింగ్ చేశాడు కదా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే బీసీసీఐ వివరణ ఇచ్చింది. సదరు అంపైర్‌తో బీసీబీకి ఎలాంటి సంబంధం లేదని, అతను ఐసీసీ ప్యానెల్ అంపైర్ అని పేర్కొంది. ఎలాంటి నిరభ్యంతర ప్రతం అతనికి అవసరం లేదని స్పష్టం చేసింది.'సైకత్.. ఐసీసీ ప్యానెల్ అంపైర్. అతను బీసీబీ కాంట్రాక్ట్‌లో లేడు. ఐసీసీ విధుల్లో ఉన్న సైకత్‌కు బీసీబీ అబ్జెక్షన్ సర్టిఫికేట్(ఎన్ఓసీ) అవసరం లేదు.'అని బీసీబీ అంపైర్ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ ఇఫ్తెకర రెహ్మాన్ తెలిపాడు.భారత్‌లో తాము ఆడబోమనే లేఖపై ఇంకా ఐసీసీ స్పందించలేదని బీసీబీ ఛైర్మన్ అమినుల్ ఇస్లామ్ తెలిపాడు. 'మాకు ఐసీసీ నుంచి ఎలాంటి రెస్పాన్స్ రాలేదు. ఒకవేళ మేం మా మ్యాచులను శ్రీలంకలో ఆడేందుకు ఐసీసీ అనుమతించకుంటే.. భవిష్యత్తు ప్రణాళిక ఏంటో వెల్లడిస్తాం.'అని అమినుల్ ఇస్లామ్ చెప్పుకొచ్చాడు.




# మన శంకర వరప్రసాద్ గారు.. ఫ్యాన్స్ అత్యుత్సాహం..



మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. యూఎస్ఏ ప్రీమియర్స్ తో పాటు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ చిత్రానికి పాజిటివ్ రెస్పాన్స్ కనిపిస్తోంది. థియేటర్ల వద్ద మెగా అభిమానుల సందడి మామూలుగా లేదు. అయితే ఇదే సమయంలో కొందరు అభిమానులు చేస్తున్న పనులు ఇప్పుడు చిత్ర యూనిట్‌ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. సినిమాలోని హైలైట్ సీన్స్, ఎలివేషన్లు, కామెడీ బిట్లను తమ ఫోన్లలో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. వాట్సాప్ స్టేటస్‌లు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి ప్లాట్ ఫామ్లలో ఈ చిన్న చిన్న క్లిప్పింగ్స్ చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా ఏ సీన్స్ అయితే థియేటర్లో పేలుతాయో, అవే ఇప్పుడు ఆన్‌లైన్లో ప్రత్యక్షమవుతున్నాయి. అభిమానంతోనే ఇలా చేస్తున్నామని ఫ్యాన్స్ చెబుతున్నప్పటికీ, ఇది ఒక రకంగా పైరసీ కిందకే వస్తుంది. సినిమా చూడని వారు ఈ ముఖ్యమైన సీన్లను ముందే సోషల్ మీడియాలో చూసేయడం వల్ల, వారికి థియేటర్ కు వెళ్లి చూడాలనే ఉత్సాహం తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల బాక్సాఫీస్ వసూళ్లపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని చెప్పవచ్చు. పైరసీ కాకపోయినా, ఇలా థియేటర్ వీడియోలను షేర్ చేయడం వల్ల నిర్మాతలకు భారీ నష్టం చేకూరుతుంది. కొన్ని ఇంపార్టెంట్ సీన్స్ అనేవి కేవలం వెండితెరపై చూస్తేనే ఆ కిక్కు ఉంటుంది. సోషల్ మీడియాలో చిన్న క్లిప్పులుగా చూడటం వల్ల ఆ ఎమోషన్ ఎక్స్ పీరియన్స్ మిస్ అవుతాము. అందుకే ఇలాంటి పనులకు దూరంగా ఉండాలని సినీ పెద్దలు విజ్ఞప్తి చేస్తున్నారు.చిరంజీవి వంటి పెద్ద హీరోల సినిమాలు వచ్చినప్పుడు ఇటువంటి సమస్యలు సహజమే అయినా, ఈసారి అది మరీ ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యమైన ట్విస్టులు లేదా ఫైట్ సీక్వెన్స్ లు ఇలా బయటకు రావడం వల్ల సినిమా సస్పెన్స్ దెబ్బతింటుంది. ఏదైనా సరే థియేటర్ లోనే ఎక్స్ పీరియన్స్ చేయాలి కానీ, ఇలా ఫోన్లలో చూసి ఆనందపడటం సరైన పద్ధతి కాదు. ఏదేమైనా అభిమానులు తమ హీరోపై ఉన్న ప్రేమని సినిమాని థియేటర్ లో చూసి చూపించాలి. ఇలాంటి వీడియోలను షేర్ చేయకుండా ఉంటేనే చిత్ర పరిశ్రమకు మేలు జరుగుతుంది. 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి మంచి సినిమాను పైరసీ లేదా సోషల్ మీడియా లీకుల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మరికొందరు ఫ్యాన్స్ చెబుతున్నారు. మరి ఈ విషయంలో ప్రేక్షకులు మారుతారో లేదో చూడాలి.



# పాలక్ కొత్త సంవత్సరం ట్రీట్ మరో లెవల్

నటవారసులందరికీ అవకాశాలు ఉంటాయనుకోవడం పొరపాటు. ఆరంభ కష్టాలు ఎవరైనా ఎదుర్కోవాల్సిందే. అందరూ 'సయ్యారా' తరహా విజయాల్ని అందుకోలేరు కాబట్టి, ప్రారంభం నిరూపించుకోవడానికి చాలా శ్రమించాల్సి ఉంటుంది. బాలీవుడ్ సీనియర్ నటి శ్వేతా తివారీ కుమార్తె పాలక్ తివారీ ప్రస్తుతం బాలీవుడ్‌లో చాలా స్ట్రగుల్ ని ఎదుర్కొంటోంది. అయితే ఈ బ్యూటీ కొత్త ఏడాదిని చాలా సానుకూలతతో ప్రారంభించారు. జనవరి ఆరంభంలో తన సోషల్ మీడియాలో (ఫిఫ్త్ ఈజ్ ది న్యూ ఫస్ట్) అంటూ షేర్ చేసిన ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతలోనే మారిషస్ బీచ్‌లలో దిగిన ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఫ్యాషన్ ఐకాన్‌గా ఆమె తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సంపాదించుకుంటున్న పాలక్ తన రూపలావణ్యాన్ని ఎలివేట్ చేస్తున్న తీరు యూత్ ని ఆకర్షిస్తోంది. తాజాగా మరో అరుదైన ఫోటోషూట్ నుంచి కొన్ని ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. పాలక్ ఇన్నర్ అందచందాలను ఎలివేట్ చేస్తూ పాక్షికంగా స్ట్రాపీలతో రూపొందించిన ఈ డిజైనర్ డ్రెస్ యూత్ ని విపరీతంగా ఆకర్షిస్తోంది. ఐదున్నర అడుగుల డ్యాషింగ్ అమ్మాయి రొమాంటిక్ లుక్ తో గుబులు పెంచుతోందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ యూనిక్ లుక్ ఇంటర్నెట్ లో వైరల్ గా షేర్ అవుతోంది. పాలక్ ఇప్పటికే కొన్ని క్రేజీ మల్టీస్టారర్లలో నటించింది. యూత్ లో అభిమానులను సంపాదించుకుంది. 2026లో ఆమె మరిన్ని చిత్రాలతో మన ముందుకు రాబోతున్నారు. రోజీ: ద సాఫ్రాన్ చాప్టర్ తన కెరీర్ లో అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం. వివేక్ ఒబెరాయ్, అర్బాజ్ ఖాన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ హర్రర్ థ్రిల్లర్ 2026 లో విడుదలయ్యే అవకాశం ఉంది.పాలక్ సల్మాన్ ఖాన్ చిత్రం 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' (2023) తో ఆమె బాలీవుడ్ వెండితెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. గత ఏడాది విడుదలైన 'ది భూత్నీ'లో సంజయ్ దత్, మౌనీ రాయ్ లాంటి సీనియర్ తారలతో కలిసి నటించింది. రోమియో ా3 లో ఠాకూర్ అనూప్ సింగ్‌తో కలిసి నటించింది. ఈ రెండు సినిమాలు పాలక్ కి యూత్‌లో ఫాలోయింగ్ పెంచాయి. పాలక్ వ్యక్తిగత జీవితం పై రకరకాల రూమర్స్ కూడా సంచలనంగా మారుతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్ - పాలక్ తివారీ డేటింగ్‌లో ఉన్నారనే వార్తలు గత రెండేళ్లుగా బాలీవుడ్‌లో వినిపిస్తూనే ఉన్నాయి. ఈ అందమైన జంట కలిసి పార్టీలకు వెళ్లడం, విదేశీ ప్రయాణాలు చేయడం వంటివి రూమర్లకు బలం చేకూర్చుతున్నాయి. అయితే వీరిద్దరూ ఇప్పటికీ కేవలం మంచి స్నేహితులం మాత్రమేనని చెబుతున్నారు. అయితే పాలక్ డేటింగుల కంటే నటనపై దృష్టి సారించాలని అభిమానులు సూచిస్తున్నారు.



# శ్రీలీల ఇంకేం చేయాలి..?



శివ కార్తికేయన్ పరాశక్తి సినిమాతో టమిళ్ ఎంట్రీ ఇచ్చింది శ్రీలీల. ఈ సినిమాతో ఆమె అక్కడ గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందని అనుకున్నారు. సుధ కొంగర డైరెక్షన్ లో తెరకెక్కిన పరాశక్తి ఒక సీరియస్ కథతో వచ్చింది. ఐతే సినిమాపై ఎన్ని అంచనాలైతే ఉన్నాయో వాటిని అందుకోవడంలో ఫెయిల్ అయ్యింది. పరాశక్తి సినిమా రిజల్ట్ శ్రీలీలని కూడా డిజప్పాయింట్ చేస్తుంది. ఆమె ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. రిజల్ట్ ఎఫెక్ట్ శ్రీలీల మీద.. శ్రీలీల సినిమాలో ఉంది అంటే డాన్స్ లు అదిరిపోతాయి. ఇదే ఆడియన్స్ రిజిస్టర్ చేసుకున్నారు. ఐతే ఆమె నటనా ప్రతిభ మాత్రం గుర్తించట్లేదు. అఖ్కోర్స్ భగవంత్ కేసరి తప్ప శ్రీలీల అంత బలమైన రోల్స్ చేసింది లేదు. ఐతే పరాశక్తి సినిమా విషయంలో శ్రీలీల చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. సూరరై పోట్రు లాంటి సినిమా తీసిన సుధా కొంగర డైరెక్షన్ లో సినిమా కాబట్టి కచ్చితంగా సినిమా వర్క్ అవుట్ అవుతుందని అనుకోగా అది కాస్త రివర్స్ అయ్యింది. బాక్సాఫీస్ వద్ద ప్రస్తుత పరిస్థితి ఇది! ముఖ్యంగా ఈ రిజల్ట్ ఎఫెక్ట్ శ్రీలీల మీద బాగా పడుతుంది. ఆల్రెడీ తెలుగులో వరుస ఫ్లాపులతో శ్రీలీల కెరీర్ లో వెనకపడింది. ఆమె ఏం చేసినా సరే వర్క్ అవుట్ అవ్వట్లేదు. లాస్ట్ ఇయర్ రవితేజతో చేసిన మాస్ జాతర సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. శ్రీలీల కూడా ఇక నుంచి తన పంథా మార్చాలని చూస్తుంది. శ్రీలీలకు బాలీవుడ్ కెరీర్.. ఆమెతో లవ్ స్టోరీస్ తీస్తే బాగానే వర్క్ అవుట్ అవుతాయి కానీ ఆమెను కమర్షియల్ సినిమాలకే పరిమితం చేస్తున్నారు. ఐతే తెలుగు, తమిళ్ లో శ్రీలీల కెరీర్ ఇలా ఉండగా బాలీవుడ్ లో శ్రీలీల చేస్తున్న సినిమాపై మాత్రం హ్యూజ్ బజ్ ఉంది. అనురాగ్ బసు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా విషయంలో బాలీవుడ్ ఆడియన్స్ అంతా కూడా సూపర్ ఎగ్జైట్ అవుతున్నారు. కార్తీక్ ఆర్యన్, శ్రీలీల జోడీ అదిరిపోతుందని అంటున్నారు.ఇప్పటికే ఆ సినిమా నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సూపర్ బజ్ ఏర్పరచుకుంది. శ్రీలీలకు బాలీవుడ్ లో కెరీర్ బాగుండాలంటే ఈ సినిమా కచ్చితంగా హిట్ కొట్టాల్సిందే. ఐతే సౌత్ లో కెరీర్ ఎలాగు అంత సాటిస్ఫైడ్ గా లేదు కాబట్టి శ్రీలీల హిందీలోనే పట్టు సాధించాలని చూస్తుంది. మరి అమ్మడికి ఈ సినిమా ఎంతవరకు బూస్టింగ్ ఇస్తుంది అన్నది చూడాలి. ఓ పక్క సౌత్ హీరోయిన్స్ మధ్య పోటీ రసవత్తరంగా ఉంది. శ్రీలీల కెరీర్ లో ఒక స్ట్రాంగ్ బూస్టప్ ఇచ్చే సినిమా పడాలి. పరాశక్తి తర్వాత ఆమె తెలుగు, తమిళ్ లో ఎలాంటి ఆఫర్స్ అందుకుంటుందో చూడాలి. ప్రస్తుతానికి మాత్రం ఆమె హిందీ సినిమా మీదే తన ఫోకస్ అంతా పెడుతుంది.

## నారీ నారీ నడుమ మురారి.. ఆడియెన్స్ కు గుడ్ న్యూస్

: టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్‌కు సంక్రాంతి సీజన్ ఒక ప్రత్యేకమైన సెంటిమెంట్. గతంలో 'ఎక్స్‌ప్రెస్ రాజా', 'శతమానం భవతి' వంటి సినిమాలతో భారీ పోటీ ఉన్నా బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. ఇప్పుడు కూడా అదే నమ్మకంతో 'నారీ నారీ నడుమ మురారి' అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే ఒక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని అర్థమవుతోంది. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించడంతో వినోదానికి లోటుండదని ప్రేక్షకులు భావిస్తున్నారు. సాధారణంగా పెద్ద సినిమాలు సంక్రాంతికి వస్తున్నాయంటే చాలు, టికెట్ రేట్ల పెంపు గురించి చర్చ మొదలవుతుంది. భారీ బడ్జెట్ సినిమాల పెట్టుబడి త్వరగా రావడానికి నిర్మాతలు ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకుని రేట్లు పెంచుతుంటారు. బాక్సాఫీస్ వద్ద ప్రస్తుత పరిస్థితి ఇది! దీనివల్ల పండగ పూట ఫ్యామిలీతో కలిసి సినిమా చూడాలనుకునే సామాన్య ప్రేక్షకులపై ఆర్థిక భారం పడుతుంది. ఈ సంక్రాంతికి వచ్చే అయితే శర్వానంద్ టీమ్ మాత్రం ఈ విషయంలో ఒక డిఫరెంట్ నిర్ణయం తీసుకుంది. లేటెస్ట్ గా జరిగిన ఈవెంట్‌లో శర్వానంద్ ఒక కీలక ప్రకటన చేశాడు. తమ సినిమా టికెట్ ధరలను ఎక్కడా పెంచడం లేదని, అన్ని థియేటర్లలో ఎంఆర్‌పీ రేట్లకే టికెట్లు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశాడు.

# జూ.ఎన్టీఆర్ డైలాగ్ డెలివరీకి బాలకృష్ణ చప్పట్లు..

నందమూరి కుటుంబం అనగానే తెలుగు ప్రేక్షకుల మనసులో ముందుగా గుర్తొచ్చే పేరు సీనియర్ ఎన్టీఆర్. ఆయన తర్వాత ఆ కుటుంబానికి అసలైన వారసుడిగా నిలిచిన నటుడు నందమూరి బాలకృష్ణ. అదే కుటుంబం నుంచి ఎంతోమంది హీరోలుగా వచ్చినా, బాలయ్య తర్వాత అంతటి స్థాయిలో గుర్తింపు సంపాదించుకున్న నటుడు జూనియర్ ఎన్టీఆర్ మాత్రమేనని అభిమానులు భావిస్తారు. అందుకే బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ ఇద్దరూ కలిసి కనిపిస్తే చూడాలని నందమూరి అభిమానులు ఎప్పుడూ ఆశగా ఎదురు చూస్తుంటారు. అయితే బాలయ్య, ఎన్టీఆర్ ఇద్దరూ నందమూరి అభిమానులకు రెండు కళ్లలాంటివాళ్లు. అయితే గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య అనుబంధం సరిగ్గా లేదన్న వార్తలు సోషల్ మీడియాలో వినిపించాయి. దానికి తగ్గట్టుగానే చాలా రోజుల పాటు ఇద్దరూ ఒకే వేదికపై కలిసి కనిపించలేదు. దీంతో అభిమానుల్లో అనేక అనుమానాలు మొదలయ్యాయి. అయితే అవన్నీ కేవలం ప్రచారమేనని కొందరు చెబుతుండగా.. మరికొందరు నిజమేనని అంటుంటారు. ఏదేమైనా గతంలో జూనియర్ ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత వీర రాఘవ సినిమా ఈవెంట్ తో పాటు మరికొన్ని కార్యక్రమాలకు బాలకృష్ణ హాజరై వేదికపై మాట్లాడారు. అలాగే బాలకృష్ణ సినిమాల కార్యక్రమాలకు జూనియర్ ఎన్టీఆర్ కూడా వచ్చి సందడి చేశారు. ఈ సందర్భాల్లో ఇద్దరి మధ్య ఆత్మీయత స్పష్టంగా కనిపించింది. ఇప్పుడు వారిద్దరి మధ్య అనుబంధాన్ని చూపించే ఓ త్రో బ్యాక్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కొన్నేళ్ల క్రితం సినీ ఇండస్ట్రీకి సంబంధించిన ఓ గ్రాండ్ ఈవెంట్ జరిగింది. ఆ కార్యక్రమానికి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ సహా అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు. ఆ సమయంలో జూనియర్ ఎన్టీఆర్ తన బ్లాక్ బస్టర్ సినిమా యమదొంగలోని యముడి గెటప్ తో స్టేజ్ పైకి వచ్చారు. స్టేజ్ పైకి రాగానే తారక్ తన ట్రేడ్ మార్క్ "ఏమంటివి ఏమంటివి?" డైలాగ్ చెప్పడంతో హాల్ మొత్తం చప్పట్లు, ఈలలతో మార్మోగిపోయింది. ఒక్కసారి కాదు, మరోసారి కూడా అదే డైలాగ్ చెబుతూ ప్రేక్షకులను ఉత్సాహపరిచారు. ఆ సమయంలో అక్కడ ఉన్న సెలబ్రిటీలంతా తారక్ డైలాగ్ డెలివరీ ఆస్వాదించారు. ముఖ్యంగా బాలకృష్ణ, ఎన్టీఆర్ ప్రదర్శనను ఎంతో ఎంజాయ్ చేసినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. తారక్ డైలాగ్ చెబుతున్నంతసేపు బాలయ్య చిరునవ్వుతో చూస్తూ, చివర్లో చప్పట్లు కొడుతూ ఆయనను ప్రోత్సహించారు. బాలకృష్ణ ఆనందంగా నవ్వుతూ చప్పట్లు కొట్టిన దృశ్యాలు అభిమానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. నందమూరి అభిమానుల్లో మళ్లీ జోష్ నింపుతోంది. దీంతో వారంతా సోషల్ మీడియాలో ఫుల్ గా ట్రెండ్ చేస్తున్నారు. మరి మీరు కూడా ఆ వీడియో చూసేయండి..



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**